RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...


చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 295 పేజీలు - 08 బుధవారం 17 సెప్టెంబర్ 2025

## కృత్రిమ కాళ్ల అమరికకు ఆర్ధికసాయం

### సిఎం రేవంత్‌ను కలసి కృతజ్ఞతలు తెలిపిన యువకుడు



తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్16: కృత్రిమ కాళ్లను అమర్చుకునేందుకు ఆర్థిక సాయం అందించి, మళ్లీ నడవగలిగేలా చేసినందుకు సిఎంకు ఓ యువకుడు కృతజ్ఞతలు తెలిపారు. హనుమకొండ జిల్లా దామెర మండలం, పులకుర్తి గ్రామానికి చెందిన గుండేటి రాహుల్ తన కుటుంబ సభ్యులతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి ని కలిశారు. ప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోయిన తనకు ప్రోత్సాహకం అందించి మళ్లీ నడిచేలా చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. నవంబర్ 2, 2024న రైలులో రాజస్థాన్ వెళ్తున్న రాహుల్‌ను కొందరు దుండగులు రైలు నుంచి కిందికి తోసేశారు. ఈ ఘటనలో రెండు కాళ్లు కోల్పోయిన రాహుల్‌కు సీఎం సహాయనిధి ద్వారా చికిత్స అందించి, కృత్రిమ కాళ్లు అమర్చేందుకు ప్రభుత్వం సాయం చేసింది. అందుకు కృతజ్ఞతగా రాహుల్ తన కుటుంబంతో కలిసి వచ్చి మర్యాద పూర్వకంగా సీఎంను కలిశారు. తనను మళ్లీ నిలబెట్టినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కటుఉంబ సభ్యులుకూడా సిఎం సాయం పట్ల అభినందనలు తెలిపారు.

## మెట్రో సెక్యూరిటి గార్డులుగా ట్రాన్స్‌జెండర్లు 20మందికి నియామక పత్రాలు అందచేత




2లో.

## డ్రగ్స్ కేసుల్లో చిక్కుకున్న 16,000 మంది

# విదేశీయుల బహిష్కరణ

- మాదకద్రవ్యాల ముఠాలపై కేంద్ర ప్రభుత్వం భారీ చర్యలు
- ఎన్‌సీబీ నివేదిక ఆధారంగా కేంద్ర హెూం శాఖ నిర్ణయం
- జాబితాలో బంగ్లాదేశ్, నైజీరియా, మయన్మార్ దేశీయులు
- కొత్త వలస చట్టం నిబంధనల ప్రకారం బహిష్కరణ ప్రక్రియ
- ప్రస్తుతం వివిధ రాష్ట్రాల్లో డిటెన్షన్ కేంద్రాల్లో ఉన్న విదేశీయులు

తొలి అక్షరం/న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16: మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలకు ఉపక్రమించింది. దేశవ్యాప్తంగా డ్రగ్స్ సంబంధిత కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న సుమారు 16,000 మంది విదేశీ పౌరులను దేశం నుంచి బహిష్కరించేందుకు రంగం సిద్ధం చేసింది. కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ కీలక నిర్ణయం తీసుకున్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. మిగతాది 2లో...



## నేడు ప్రజాపాలన

# దినోత్సవం

### - పబ్లిక్ గార్డెన్‌లో జెండా ఎగురేయనున్న సిఎం



తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్16: తెలంగాణ విమోజన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 17వ తేదీ బుధవారం నాడు ప్రజా పాలన దినోత్సవం నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు అన్ని జిల్లా కేంద్రాల్లో ఆయా జిల్లా ఇంచార్జీ మంత్రి జాతీయ జెండా ఎగురవేయాలని ప్రభుత్వం సర్క్యులర్ మిగతా2లో...

## మందుల రీ-లేబులింగ్

# తప్పనిసరి కాదు

- మందుల రీ-లేబులింగ్‌పై ఫార్మా కంపెనీలకు కేంద్ర ప్రభుత్వం ఊరట
- మార్కెట్లో ఉన్న పాత స్టాక్‌ను వెనక్కి పిలవాల్సిన అవసరం లేదని స్పష్టీకరణ

తొలి అక్షరం/న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16: ఫార్మాస్యూటికల్ రంగానికి కేంద్ర ప్రభుత్వం భారీ ఊరటనిచ్చింది. కొన్ని వైద్య పరికరాలపై జీఎస్టీ రేట్లను ఇటీవల తగ్గించిన నేపథ్యంలో, మార్కెట్లో ఇప్పటికే ఉన్న మిగతా2లో...



2లో.

## ఇంకా 2లక్షల టన్నుల యూరియా ఇవ్వండి

### కేంద్రమంత్రి అనుప్రియా పటేల్‌కు తుమ్మల వినతి



తొలి అక్షరం/న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16: ఈ ఖరీఫ్ సీజన్‌లో తెలంగాణకు ఇంకా 2లక్షల టన్నుల యూరియా ఇవ్వాలని కేంద్రమంత్రి అనుప్రియ పటేల్‌ను కోరామని తెలంగాణ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. కేంద్రమంత్రులతో సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎరువుల విషయంలో రైతులకు వచ్చిన ఇబ్బందులను కూడా ప్రస్తావించాం. అధికంగా మిగతా2లో...

## బెట్టింగ్ యాప్ కేసులో యువరాజ్, సోనూ సూద్‌లకు ఈడీ సమన్లు

### 1xBet బెట్టింగ్ యాప్ కేసులో దర్యాప్తు ముమ్మరం చేసిన ఈడీ

- మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఉతప్పలకు సమన్లు
- నటుడు సోనూ సూద్‌ను కూడా విచారణకు పిలిచిన అధికారులు
- గతంలో శిఖర్ ధావన్, సురేశ్ రైనాలను ప్రశ్నించిన ఈడీ



2లో.

## కేంద్రం జీఎస్టీ నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యం

- తెలంగాణలో జీఎస్టీ కమిటీని నియమించిన బీజేపీ..
- జీఎస్టీపై దృష్టి సారించిన తెలంగాణ బీజేపీ
- ఆరుగురు సభ్యులతో ప్రత్యేక కమిటీ నియామకం
- కమిటీలో ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి,
- ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబుకు చోటు



2లో.

## రాజ్యాంగంపై బిజెపికి

# గౌరవం లేదు

### పాక్‌తో క్రికెట్ ఆడడంపై కెటిఆర్ విమర్శలు



తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్16: భారత రాజ్యాంగంపైన, సుప్రీంకోర్టుపైన బీజేపీకి ఏమాత్రం గౌరవం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. పహల్గాం మారణకాండకు కారణమైన పాకిస్తాన్‌తో క్రికెట్ ఆడటం బీజేపీ కపట దేశభక్తికి నిదర్శనమని మంగళవారం ఉదయం కేటీఆర్ ఓ ట్వీట్ చేశారు. వక్ఫ్ సవరణ చట్టంపై సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులను బీఆర్ఎస్ స్వాగతించడాన్ని బీజేపీ విమర్శిస్తోంది. బీజేపీది నకిలీ జాతీయవాదమని, తమది ఆచరణలో, ఆత్మలో నిజమైన జాతీయ వాదమని స్పష్టంచేశారు. మిగతా2లో...

## జిఎస్టీ రేట్ల తగ్గింపు ప్రజలకు చేరాలి

- ధరల వివరాలను వ్యాపారులు డిస్‌ప్లే చేయాలి
- ట్రేడర్స్ అసోసియేషన్లకు భట్టి సూచన



తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్16: జీఎస్టీ తగ్గించడం వల్ల కలిగే ప్రయోజనాలు ప్రజలందరికీ అందాలని డిప్యూటీ-సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. వస్తువులు, సేవల పన్ను రేట్ల సవరణ తర్వాత డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీలో మిగతాది 2లో...

## సాంప్రదాయ యుద్ధాలకు కాలం చెల్లింది

### కొత్త సవాళ్లకు సిద్ధంగా ఉండండి

: సైన్యానికి రాజ్‌నాథ్ సింగ్ పిలుపు



తొలి అక్షరం/న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16: సాంప్రదాయ యుద్ధ పద్ధతులకు కాలం చెల్లాయని, ఇకపై దేశం ఎదుర్కోబోయేది సమాచార, సైద్ధాంతిక, పర్యావరణ, జీవ సంబంధిత యుద్ధాలని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. మిగతాది 2లో...

## సాగుచేసుకుంటున్న రైతులకే పట్టాలు

- మానవీయ కోణంలో నిర్ణయం తీసుకోవాలి
- సాగర్ నియోజకవర్గ భూ సమస్యలపై సమీక్ష
- రెవెన్యూ, అటవీ అధికారులకు మంత్రి పొంగులేటి సూచన



2లో.

# కేంద్రం జీఎస్టీ నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యం

### తెలంగాణలో జీఎస్టీ కమిటీని నియమించిన బీజేపీ..

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్16:**

తెలంగాణలో జీఎస్టీపై ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించేందుకు బీజేపీ నడుం బిగించింది. కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న జీఎస్టీ సంబంధిత నిర్ణయాలను క్షేత్రస్థాయికి బలంగా చేరవేసే లక్ష్యంతో ఆరుగురు సభ్యులతో కూడిన ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది.ఈ మేరకు రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందరరావు మంగళవారం ఈ కమిటీని ప్రకటించారు. ఈ కమిటీలో చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు సభ్యులుగా ఉన్నారు. వీరితో పాటు బొమ్మ జయశ్రీ, క్రాంతి కిరణ్, పోరెడ్డి కిశోర్ రెడ్డి, హనుమాండ్లు కూడా ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారు.కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ విధానంలో ఎప్పటికప్పుడు చేస్తున్న మార్పులు, వాటి ద్వారా ప్రజలకు కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించడమే ఈ కమిటీ యొక్క ప్రధాన విధి అని తెలుస్తోంది. జీఎస్టీపై ప్రతిపక్షాల నుంచి వస్తున్న విమర్శలను తిప్పికొడుతూ, వాస్తవాలను ప్రజల ముందు ఉంచేందుకు ఈ కమిటీ వ్యూహాత్మకంగా పనిచేయనుంది.

## డ్రగ్స్ కేసుల్లో చిక్కుకున్న 16,000 మంది విదేశీయుల బహిష్కరణ

(మొదటి పేజీ తరువాయి)

నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సీబీ) సమర్పించిన నివేదిక ఆధారంగా ఈ భారీ బహిష్కరణ ప్రక్రియకు కేంద్రం శ్రీకారం చుట్టింది. ఇటీవలి కాలంలో మాదకద్రవ్యాల నియంత్రణకు సంబంధించి చేపట్టిన అతిపెద్ద చర్యల్లో ఇది ఒకటిగా నిలవనుంది. డ్రగ్స్ స్మగ్లింగ్ నుంచి రవాణా వరకు వివిధ రకాల నేరారోపణలు ఎదుర్కొంటున్న విదేశీయులను గుర్తించి, వారి జాబితాను ఎన్‌సీబీ సిద్ధం చేసింది.ఈ జాబితాను ఇప్పటికే హోం మంత్రిత్వ శాఖతో పాటు సంబంధిత ఏజెన్సీలకు అందజేసినట్లు సమాచారం. బహిష్కరణకు గురికానున్న వారిలో బంగ్లాదేశ్, ఫిలిప్పీన్స్, మయన్మార్, మలేషియా, ఘనా, నైజీరియా వంటి దేశాలకు చెందిన వారు ఉన్నారు. ప్రస్తుతం వీరంతా దేశంలోని పలు రాష్ట్రాల్లో ఉన్న డిటెన్షన్ కేంద్రాల్లో అదుపులో ఉన్నారు. కొత్తగా అమల్లోకి వచ్చిన వలస చట్టంలోని నిబంధనల ప్రకారం వీరిని వారి సొంత దేశాలకు పంపించే ప్రక్రియను చేపట్టనున్నారు.

## బెట్టింగ్ యాప్ కేసులో యువరాజ్, సోనూ సూద్‌లకు ఈడీ సమన్లు

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16:**అక్రమ బెట్టింగ్ యాప్ 1xBetకు సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దర్యాప్తును వేగవంతం చేసింది. ఈ కేసులో ఇప్పటికే పలువురు సినీ, క్రీడా ప్రముఖులను ప్రశ్నించిన అధికారులు.. తాజాగా మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఉతప్ప, ప్రముఖ నటుడు సోనూ సూద్‌లకు సమన్లు జారీ చేశారు. ఈ నెలలోనే వారిని విచారించేందుకు ఈడీ సిద్ధమైంది.ఈడీ వర్గాల సమాచారం ప్రకారం, ఈ నెల 22న రాబిన్ ఉతప్ప, 23న యువరాజ్ సింగ్, 24న సోనూ సూద్ విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఈ బెట్టింగ్ యాప్‌ను ప్రచారం చేసినందుకు గాను వారి ఆర్థిక లావాదేవీలు, ఒప్పందాలపై అధికారులు ఆరా తీయనున్నారు. కాగా, ఈ కేసులో భాగంగా బెంగాలీ నటుడు అంకుశ్ హజ్రా, మాజీ ఎంపీ మిమీ చక్రవర్తి మంగళవారం తమ పత్రాలను ఈడీ అధికారులకు సమర్పించారు.ఈ విషయంపై వారి తరఫు న్యాయవాది శశి కౌశిక్ మాట్లాడుతూ, "వారు సమర్పించినవి సాధారణ పత్రాలు మాత్రమే. అందులో ముఖ్యమైనవి ఏమీ లేవు. విచారణలో భాగంగా అధికారులు వారి కాంటాక్టులను ధృవీకరించుకుంటున్నారు. ఇది కేవలం దర్యాప్తులో ఒక సాధారణ ప్రక్రియ మాత్రమే" అని వివరించారు.1xBet బెట్టింగ్ యాప్ కార్యకలాపాల్లో భారీగా మనీ లాండరింగ్ జరిగినట్లు ఈడీ ఆరోపణలు నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది. ఈ యాప్‌కు ప్రచారకర్తలుగా వ్యవహరించిన ప్రముఖులపై దృష్టి సారించింది. గతంలో భారత మాజీ క్రికెటర్లు శిఖర్ ధావన్, సురేశ్ రైనాలను కూడా ఈడీ అధికారులు గంటల తరబడి ప్రశ్నించారు. సైప్రస్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ సంస్థపై ఇప్పటికే యూకే, అమెరికా, రష్యా, స్పెయిన్, ఫ్రాన్స్ వంటి దేశాల్లో ఆర్థిక అవకతవకల ఆరోపణలతో నిషేధం అమల్లో ఉంది. గతేడాది సంచలనం సృష్టించిన 'మహాదేవ్ సట్టా యాప్' కుంభకోణం తరహాలోనే ఈ కేసులో కూడా పలువురు సెలబ్రిటీల ప్రమేయం బయటపడటం గమనార్హం.

## మెట్రో సెక్యూరిటి గార్డులుగా ట్రాన్స్‌జెండర్లు 20మందికి నియామక పత్రాలు అందచేత



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్16:** హైదరాబాద్ మెట్రో లో 20 మంది ట్రాన్స్‌జెండర్లను తెలంగాణ ప్రభుత్వం సెక్యూరిటీ గార్డులుగా నియమించింది.. ఈ క్రమంలో మెట్రో రైల్ లిమిటెడ్ సెక్యూరిటీ- గార్డులుగా నియమిస్తూ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నియామక పత్రాలు అందజేశారు. సెక్యూరిటీ- గార్డు నియామకాల కోసం దాదాపు 300 నుంచి 400 మంది దరఖాస్తు చేసుకోగా, నైపుణ్యం కలిగిన వారిని ఎంపిక చేసింది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. ట్రాన్స్‌జెండర్ల అభ్యున్నతికి, వారు ఆత్మగౌరవంతో జీవించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంకల్పించారని.. ఈ నేపథ్యంలోనే వీరిని నియమించారని పేర్కొన్నారు. ట్రాన్స్‌జెండర్లు సమాజంలో గౌరవంగా బతకాలనే ఉద్దేశంతో ఈ అవకాశం కల్పించామని ఉద్ఘాటించారు. వారు కష్టపడి పనిచేయాలని సూచించారు. ఇతర ట్రాన్స్‌జెండర్లకు కూడా ఆదర్శంగా నిలవాలని చెప్పుకొచ్చారు. వీరు ఈ సమాజానికి ఏ మాత్రం తక్కువ కాదని నిరూపించుకోవాలని తెలిపారు. ట్రాన్స్‌జెండర్‌లకు ఇచ్చిన హామీలను సీఎం రేవంత్‌రెడ్డి కచ్చితంగా అమలు చేస్తారని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు.

## సాంప్రదాయ యుద్ధాలకు కాలం చెల్లింది

(మొదటి పేజీ తరువాయి)

ఈ సరికొత్త సవాళ్లను ఎదుర్కొనేందుకు సాయుధ దళాలు సర్వసన్నద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. మంగళవారం కోల్‌కతాలో జరిగిన కంబైన్డ్ కమాండర్స్ కాన్ఫరెన్స్ 2025లో ఆయన ప్రసంగించారు.ప్రస్తుత కాలంలో యుద్ధాలు ఎప్పుడు, ఎలా మొదలవుతాయో ఊహించడం చాలా కష్టమని రాజ్‌నాథ్ అన్నారు. "యుద్ధం రెండు నెలలు జరగొచ్చు, ఏడాది లేదా ఐదేళ్లయినా కొనసాగవచ్చు. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు మన సైనిక సామర్థ్యం సరిపడా ఉండేలా చూసుకోవాలి" అని ఆయన సూచించారు. ప్రపంచవ్యాప్తంగా మారుతున్న సంఘర్షణల నేపథ్యంలో, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకున్న సైన్యం యొక్క ఆవశ్యకతను ఆయన నొక్కి చెప్పారు.ప్రధాని నరేంద్ర మోదీ దార్శనికత అయిన 'సుదర్శన చక్ర' వ్యూహాన్ని నిర్మించేందుకు కమాండర్లు చొరవ తీసుకోవాలని రాజ్‌నాథ్ కోరారు. ఈ లక్ష్యాన్ని సాకారం చేసేందుకు వాస్తవిక కార్యాచరణ ప్రణాళికను రూపొందించేందుకు ఇప్పటికే ఒక కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాబోయే ఐదేళ్లకు మధ్యకాలిక, పదేళ్లకు దీర్ఘకాలిక ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన 'జై' (జాయింట్‌నెస్, ఆత్మనిర్భరత, ఇన్నోవేషన్) మంత్రం ప్రాముఖ్యతను ఆయన పునరుద్ఘాటించారు.ఆత్మనిర్భరత అనేది కేవలం నినాదం కాదని, అది మన దేశ వ్యూహాత్మక స్వయంప్రతిపత్తికి అత్యంత కీలకమైన అవసరమని ఆయన పేర్కొన్నారు. 'ఆపరేషన్ సిందూర్' విజయం మన బలం, వ్యూహం, స్వావలంబనకు నిదర్శనమని కొనియాడారు.

# మందుల రీ-లేబులింగ్ తప్పనిసరి కాదు

(మొదటి పేజీ తరువాయి)

మందుల ప్యాకెట్లపై కొత్త ధరల స్టిక్కర్లను తప్పనిసరిగా అంటించాలన్న నిబంధనను రద్దు చేసింది. సెప్టెంబర్ 22లోపు మార్కెట్లోకి విడుదలైన స్టాక్‌ను వెనక్కి పిలవడం లేదా రీ-లేబులింగ్ చేయడం తప్పనిసరి కాదని ఫార్మాస్యూటికల్స్ విభాగం స్పష్టం చేసింది.

ఈ నెల ప్రారంభంలో జరిగిన జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో వైద్య పరికరాలపై జీఎస్టీని 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించిన విషయం తెలిసిందే. ఈ మార్పు నేపథ్యంలో, మార్కెట్లో ఉన్న పాత స్టాక్‌ను రీ-లేబుల్ చేయడం ఆచరణ సాధ్యం కాదని, ఇది ఖర్చుతో కూడుకున్న వ్యవహారమని ఫార్మా పరిశ్రమ ఆందోళన వ్యక్తం చేసింది. దీనిపై స్పందించిన నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ (ఎన్‌పీపీఏ) ఒక కీలక ప్రకటన జారీ చేసింది.పాత స్టాక్‌ను వెనక్కి పిలవాల్సిన అవసరం లేకుండా, సవరించిన ధరలతో కూడిన జాబితాను కంపెనీలు జారీ చేస్తే సరిపోతుందని తెలిపింది. ఈ కొత్త ధరల జాబితాను డీలర్లు, రిటైలర్లతో పాటు రాష్ట్ర డ్రగ్ కంట్రోలర్లకు, ప్రభుత్వానికి అందించాలని సూచించింది. రిటైలర్లు తమ వద్ద ఆ జాబితాను వినియోగదారులకు స్పష్టంగా కనిపించేలా ప్రదర్శించాలని ఆదేశించింది. దీనివల్ల మందుల సరఫరాలో ఎలాంటి అంతరాయాలు ఉండవని, రోగులకు మందుల కొరత ఏర్పడదని ప్రభుత్వం భావిస్తోంది.

**మరిన్ని సంస్కరణలు అవసరం: ఏఐఎంఈడీ**

జీఎస్టీలో మరిన్ని సంస్కరణలు చేపట్టాలని అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ మెడికల్ డివైస్ ఇండస్ట్రీ (ఏఐఎంఈడీ) కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు విజ్ఞప్తి చేసింది. ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) రిఫండ్లలో ఉన్న పరిమితులు, ఇన్వర్టెడ్ డ్యూటీ సమస్యలను పరిష్కరించాలని కోరింది. సర్వీసులు, క్యాపిటల్ గూడ్స్‌పై చెల్లించిన ఐటీసీకి కూడా రిఫండ్ అనుమతించాలని, ఇన్‌పుట్స్‌పై ఒకే విధంగా 5 శాతం జీఎస్టీ విధించాలని సూచించింది.

ఏఐఎంఈడీ ఫోరమ్ కోఆర్డినేటర్ రాజీవ్ నాథ్ మాట్లాడుతూ, "ఆస్ట్రేలియా, కెనడా, న్యూజిలాండ్ వంటి దేశాల్లో ఇన్‌పుట్స్‌పై చెల్లించిన జీఎస్టీకి పూర్తి రిఫండ్ ఇస్తున్నారు. దీనివల్ల వ్యాపారాలకు ఆర్థిక ఇబ్బందులు తప్పుతాయి. మన దేశంలోనూ ఇలాంటి సంస్కరణలు తీసుకువస్తేనే ఆరోగ్య సంరక్షణ ఖర్చులు తగ్గుతాయి... 'మేక్ ఇన్ ఇండియా' బలోపేతం అవుతుంది" అని అభిప్రాయపడ్డారు.

# సాగుచేసుకుంటున్న రైతులకే పట్టాలు

### మానవీయ కోణంలో నిర్ణయం తీసుకోవాలి - సాగర్ నియోజకవర్గ భూ సమస్యలపై సమీక్ష

### రెవెన్యూ, అటవీ అధికారులకు మంత్రి పొంగులేటి సూచన



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్16:** పేద ప్రజలు దశాబ్దాల కాలంగా సాగు చేసుకుంటున్న భూములపై వారికి హక్కులు కల్పించే విషయంలో మానవీయ కోణంలో ఆలోచన చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులకు సూచించారు. డాక్టర్ బి. ఆర్, అంబేద్కర్ సచివాలయంలో మంగళవారంనాడు నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గంలో భూ సమస్యలపై అటవీ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి కొండా సురేఖతో కలిసి మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి కె. జానా రెడ్డి, నాగార్జున సాగర్ శాసన సభ్యులు కె. జయవీర్ రెడ్డి, దేవరకొండ శాసనసభ్యులు బాలూ నాయిక్, రెవెన్యూ శాఖ సెక్రటరీ డి ఎస్.లోకేష్ కుమార్, పిసిసిఎఫ్ డాక్టర్ సి. సువర్ణ, నల్గొండ కలెక్టర్ ఇలా త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చిన్నచిన్న సమస్యలను సాకుగా చూపించి సమస్యలను జఠిలం చేయవద్దని అటవీశాఖ అధికారులకు సూచించారు. నాగార్జున సాగర్ నియోజకవర్గంలో 40-50 సంవత్సరాల నుంచి సాగు చేసుకుంటున్న భూములపై గిరిజనులకు హక్కులు కల్పించడానికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని అయితే వివిధ నిబంధనలు చూపుతూ ఆ భూములు అటవీశాఖకు చెందినవని అటవీ అధికారులు కొర్రీ వేస్తున్నారని అన్నారు. ఈ అంశంపై రెవెన్యూ , ఫారెస్ట్ విభాగాలు సమన్వయంతో పనిచేసి వీలైనంత త్వరగా పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూభారతి పైలట్ ప్రాజెక్ట్ లో భాగంగా నాగార్జున సాగర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని తిరుమలగిరి మండలాన్ని ఎంపిక చేసి ప్రయోగాత్మకంగా సర్వే నిర్వహించడం జరిగిందని ఈ పైలట్ ప్రాజెక్ట్ కోసం 235 సర్వే నెంబర్లను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. మొత్తం 23వేల ఎకరాలో సర్వే నిర్వహించగా అందులో 12వేల ఎకరాలు ప్రభుత్వ భూమిగా గుర్తించడం జరిగిందని తెలిపారు. ఇందులో 8వేల ఎకరాలు సాగుకు అనుకూలంగా ఉన్నాయని తెలిపారు. వీటిలో 4 వేల ఎకరాలు పాసుపుస్తకాలతో సాగులో ఉన్నాయని వివరించారు. మిగిలిన 4037 ఎకరాలకు సంబంధించి కొత్త పాసు పుస్తకాలు ఇవ్వవలసి ఉందన్నారు. అంతేగాక ఈ సర్వేలో 2936 ఎకరాలకు సంబంధించి 3069 మంది వద్ద బోగస్ పాసు పుస్తకాలు ఉన్నట్లు- గుర్తించి వారి పాసు పుస్తకాలను రద్దుచేశామని తెలిపారు. వీరికి రైతు భరోసా, రైతు భీమా తదితరాలను రద్దు చేశామన్నారు. సర్వేలో భాగంగా 7వేల ఎకరాలు అటవీ భూమిని గుర్తించామని, ఈ భూములకు సంబంధించిన వివాదాలను వీలైనంత త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

## ప్రిజన్ డ్యూటీమీట్ విజేతలకు సిఎం అభినందనలు



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్16:** 7వ ఆలిండియా ప్రిజన్ డ్యూటీ మీట్‌లో వివిధ పోటీలలో పతకాలు సాధించిన వారిని సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. దేశంలోని వివిధ రాష్ట్రాలతో జరిగిన పోటీలలో 133 పతకాల్లో 28 సాధించారు. ఇందులో 21 బంగారు, 4 రజతం, 3 కాంస్యంపతకాలను తెలంగాణ కైవసం చేసుకున్నది. ఈ కార్యక్రమంలో హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవి గుప్తా, జైళ్ల విభాగం డీజీ సౌమ్య మిశ్రా, ఐజీ మురళి బాబు, వరంగల్ రేంజ్ డీఐజీ సంపత్, ఎస్పీలు శివ కుమార్ గౌడ్, కళాసాగర్, డ్యూటీ- మీట్ పోటీ విజేతలు పాల్గొన్నారు.

## నేడు ప్రజాపాలన దినోత్సవం

(మొదటి పేజీ తరువాయి)

జారీ చేసింది. సిఎం రేవంత్ రెడ్డి సైతం 17వ తేదీన రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో జాతీయ జెండా ఎగురవేయనున్నారు. పబ్లిక్ గార్డెన్ జరిగే కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి సందేశం ఇస్తారు. డిప్యూటీ- సిఎం భట్టి విక్రమార్క ఆయన సొంత జిల్లా ఖమ్మంలో జెండా ఆవిష్కరించనుండగా మంత్రులు వివేక్ మెదక్ జిల్లాలో, కొండా సురేఖ, వరంగల్‌లో, అడ్లూరి లక్ష్మణ్, కరీంనగర్‌లో, భద్రాద్రి కొత్తగూడెం తుమ్మల నాగేశ్వరరావు, మహబూబ్‌నగర్ జూపల్లి కృష్ణారావు, ములుగు సీతక్క, రంగారెడ్డిలో శ్రీధర్‌బాబు, సంగారెడ్డిలో దామోదర రాజనర్సింహా తదితరులు జెండా ఎగురేయనున్నారు. సెప్టెంబర్ 17వ తేదీని రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవంగా నిర్వహిస్తుండగా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవంగా వేడుకలు నిర్వహిస్తోంది.

## ఇంకా 2లక్షల టన్నుల యూరియా ఇవ్వండి

(మొదటి పేజీ తరువాయి)

దిగుమతులపై ఆధారపడినందున ఇబ్బందులు వస్తున్నాయి. రైతులను కాపాడే విషయంలో కొన్ని చర్చలు జరిగాయి. 1968లో చేసిన విత్తన చట్టానికి మార్పులు చేయాల్సిన అవసరం ఉంది. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో నూతన చట్టాన్ని ఆమోదించాలని కోరాం. దేశంలో ఏ రాష్ట్రంలో జరగని రైతు సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలవుతున్నాయి. దేశంలో ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు దిగుమతి సుంకాలు పెంచాలని కోరాం.కొత్తగూడెం విమానాశ్రయం గురించి కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడితో చర్చించాం. వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాల నిర్మాణానికి సంబంధంచి భూ సేకరణ పూర్తయిందని తెలిపాం. కేంద్ర ఉక్కుశాఖమంత్రి కుమారస్వామిని కలిసి బయ్యారం స్టీల్ విషయంలో రాష్ట్రానికి న్యాయం చేయాలని కోరామని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

## జిఎస్టీ రేట్ల తగ్గింపు ప్రజలకు చేరాలి

(మొదటి పేజీ తరువాయి)

ట్రేడర్స్ అసోసియేషన్‌తో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో జీఎస్టీ పన్నుల తగ్గింపు, దాని ప్రయోజనాలు ప్రజలకు ఎలా చేరాలనే అంశాలపై ప్రధానంగా చర్చించారు. ఈ సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. విధానపరమైన నిర్ణయాలు ఎన్ని తీసుకున్నా.. వాటి ప్రయోజనాలు సామాన్య ప్రజలకు అందాలని ఆయన అన్నారు. జీఎస్టీ తగ్గింపు వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఐదు వేల కోట్ల రూపాయల నష్టం వాటిల్లుతున్నప్పటికీ, ఈ నిర్ణయం ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉండాలనే ఉద్దేశంతోనే తీసుకున్నామని తెలిపారు. మధ్యతరగతి ప్రజలు, రైతులకు ఉపయోగపడే వస్తువులు అందుబాటులో ఉండాలని ప్రభుత్వం భావిస్తోందని ఆయన పేర్కొన్నారు. జీఎస్టీ తగ్గించిన వస్తువుల ధరల వివరాలను వ్యాపారులు తప్పనిసరిగా డిస్‌ప్లే చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు. షోరూమ్‌ల ముందు కచ్చితంగా రేట్ల ధర పట్టికలు పెట్టాలని.. అప్పుడే, ప్రజలకు ప్రభుత్వ నిర్ణయంపై అవగాహన వస్తుందని ఆయన కోరారు. అలాగే, రాష్ట్ర ప్రభుత్వం ఏ అంశంపైన అయినా చర్చించడానికి సిద్ధంగా ఉందని భట్టి విక్రమార్క తెలిపారు. వ్యాపారస్తులకు ఏవైనా ఇబ్బందులు ఎదురైతే, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని, తక్షణమే స్పందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రభుత్వంతో వ్యాపారులు కలిసి పనిచేసి జీఎస్టీ సవరణ ప్రయోజనాలను ప్రజలకు చేర్చాలని ఆయన కోరారు.

## రాజ్యాంగంపై బిజెపికి గౌరవం లేదు

(మొదటి పేజీ తరువాయి)

కులం, మతం, వర్గం చూడకుండా ప్రతి భారతీయుడిని సమానంగా ఆదరించడమే తమ దృష్టిలో నిజమైన జాతీయవాదం అన్నారు. జాతీయవాదానికి, దురహంకార దేశభక్తికి మధ్య ఉన్న తేడాను తెలుసుకోవడమే అసలైన దేశభక్తి అని చెప్పారు. పహల్గాం దారుణ మారణకాండకు కారణమైన పాకిస్తాన్‌తో క్రికెట్ ఆడించిన బీజేపీకి బీఆర్ఎస్ దేశభక్తి గురించి ప్రశ్నించే నైతిక అర్హత లేదని విమర్శించారు.పాక్ ప్రేరేపిత ఉగ్రదాడిలో మరణించిన 26 మంది అమాయకుల నెత్తురు తడి ఇంకా ఆరకముందే ఆ దేశంతో క్రికెట్ ఆడేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఒప్పుకోవడం ఆ పార్టీ నకిలీ జాతీయవాదం, కపట దేశభక్తికి తిరుగులేని సాక్ష్యం అన్నారు. పహల్గాం బాధిత కుటుంబాలు తీవ్రంగా వ్యతిరేకించినా ఏ మాత్రం పట్టించుకోకుండా కోట్లాది భారతీయులను మోదీ ప్రభుత్వం దారుణంగా మోసం చేసిందని కేటీఆర్ ఎక్స్ వేదికగా ఆరోపించారు.

# హమాలి నూతన మండల కమిటీ ఎన్నిక

**• అధ్యక్షుడిగా అధ్యక్షులు మల్లయ్య**



**తొలి అక్షరం/నర్సింహులపేట, సెప్టెంబర్ 16:** మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర దేవస్థానంలో జరిగిన హమాలి మండల మహాసభలో నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేందర్, జిల్లా హమాలి సంఘం ప్రధాన కార్యదర్శి కుమ్మరి కుంట్ల నాగన్న, సీఐటీయూ మండల నాయకుడు గునిగంటి మోహన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.మండల కమిటీలో అధ్యక్షుడిగా సూరబోయిన మల్లయ్య, ఉపాధ్యక్షుడిగా సూరబోయిన వీరన్న, ప్రధాన కార్యదర్శిగా రావుల యాకయ్య, సహాయ కార్యదర్శిగా కోడి సంపత్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. హమాలీలకు రూ.10 లక్షల ప్రమాద బీమా, 50 సంవత్సరాలు దాటిన వారికి పెన్షన్ సౌకర్యం, గుర్తింపు కార్డులు, హెల్త్ కార్డులు, అడ్డాల ఏర్పాటు వంటి అంశాలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన అధ్యక్షుడు మల్లయ్య మాట్లాడుతూ.. హమాలి కార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ తమ సంఘం కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రావుల ఉప్పలయ్య, కట్ల రామచంద్రు, తండ యాకయ్య, సుంకరి నాగేష్, రాసమల్ల యాకయ్య, ఎల్లావుల యాకయ్య, రేఖ మల్లయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా...

**• ఎస్టీ సెల్ అధ్యక్షులు సీతారాం నాయక్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి**





**పెద్ద వంగర సెప్టెంబర్16 తొలి అక్షరం:** మండలానికి చెందిన ఎస్టీ సెల్ అధ్యక్షులు బానోత్ సీతారాం గారి తల్లి ఇటీవల మృతిచెందగా, వారి కుటుంబాన్ని పరామర్శించిన పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి ఈరోజు వారి నివాసానికి వెళ్లారు.ఈ సందర్భంగా సీతారాం తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ధైర్యం చెప్పి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్. ప్రధానకార్యదర్శి పొడిశెట్టి సైదులు. పోచారం గ్రామ పార్టీ అధ్యక్షులు మద్దెల యాకన్న.బీసీ సెల్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్. సీనియర్ నాయకులు, తోటకూరి శ్రీనివాస్. శతీష్. పూర్ణచందర్. బండారి వెంకన్న. మాజీ ఎంపీటీసీ దంతలపెల్లి రవి. ముత్తినేని శ్రీనివాస్. మల్లికార్జున చారి. ఎర్రగొర్ల రమేష్. చిలసాని మల్లేష్. చట్టు యాకయ్య.పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహకారం అందచేత



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 16:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరేళ్ల గ్రామంలో నన్నూరి పెంటమ్మ అనారోగ్యంతో మృతి చెందినది వారి కుటుంబానికి కె హెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో కూరెళ్ళ తాజామాజీ సర్పంచ్ భాష బోయిన ఉప్పలయ్య వారి కుటుంబాన్నీ పరామర్శించి 5000 రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎరుకల స్వామి గౌడ్, జనరల్ సెక్రెటరీ గడ్డం అశోక్ , మండల రైతు విభాగం అధ్యక్షుడు పుట్ట నర్సిరెడ్డి, మండల నాయకుడు మోతే యాదగిరి రెడ్డి, విద్యార్థి విభాగం మండల కార్యదర్శి కూరేళ్ల మణికుమార్, నాయకులు గుండా బాలాజీ, బూరుగు భాషయ, కన్నెబోయిన శంకరయ్య, వేట ప్రభాకర్ రెడ్డి, మోతే నందా రెడ్డి, కోరకుప్పల మహేష్, భాష బోయిన యాదగిరి,మాలి శంకర్ రెడ్డి,వేట వెంకటకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# హ్యాంగింగ్ బార్,పార్లర్ బార్‌లను కొరటికల్ జిపఉపాలో ఏర్పాటు

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 16:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కోరటికల్ గ్రామంలో మంగళవారం నాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10000/-రూ,, లు వెచ్చించి బుడిగే వెంకటయ్య గౌడ్ వారి తండ్రి జ్ఞాపకార్థం విద్యార్థులు వ్యాయామం చేయుటకొరకు హ్యాంగింగ్ బార్,పార్లర్ బార్ లను ఏర్పాటు చేయించారు.దాత వెంకటయ్య మాట్లాడుతూ విద్యార్థులు వీటిని వినియోగించుకొని పోలీస్,ఆర్మీ ఉద్యోగాలు సాధించాలని కోరారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కట్టేకోల హనుమంతు,మాజీ సర్పంచ్ జోగు దేవయ్య,కొమిరెల్లి నర్సిరెడ్డి,రాగటి యాదగిరి, పోలిశెట్టి నర్సయ్య,మురారిశెట్టి సురేష్,శ్రీరాముల లక్ష్మీనారాయణ,లింగయ్య,సత్యనారాయణ,వల్లమాల కృష్ణ, నరుకుడుబిండేల శ్రీహరి,యూత్ సభ్యులు బుడిగే పురుషోత్తం. చుంచు బాలరాజు,దయాకర్,కోల నరేశ్,పబ్బతి సాయి, ఉపాధ్యాయులు స్వామి,రవి, వరప్రసాద్,శ్రీనివాస చారి, అనురాధ,వెంకటేశంలు పాల్గొన్నారు.



# కవి,రచయిత, మద్దెల సుధాకర్ గౌడ్‌ను సన్మానించిన ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి





**పెద్దవంగర సెప్టెంబర్ 16 (తొలి అక్షరం):** పెద్దవంగర మండల కేంద్రం పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న మద్దెల సుధాకర్ గౌడ్ శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో ఈ నెల 28న బిర్లా ఆడిటోరియం హైదరాబాద్‌లో జరిగే సాహితీ పట్టాభిషేక మహోత్సవంలో పాల్గొనేందుకు ప్రముఖ కవి, రచయిత, గాయకుడు మద్దెల సుధాకర్ గౌడ్ ను శాలువాతో సత్కరించిన పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశశ్విని రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా మద్దెల సుధాకర్ గౌడ్ స్థానిక పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహించుకుంటూ ఆయన గత కొన్నేళ్లుగా తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలు, సామాజిక అంశాల పైన కవితా గానం చేస్తూ, పలువురి మన్ననలు పొందుతున్నారు. అని అన్నారు.ఈ కార్యక్రమం లో మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్. ప్రధానకార్యదర్శి పొడిశెట్టి సైదులు. సీనియర్ నాయకులు తోటకూరి శ్రీనివాస్.యూత్ నాయకులు ఓరుగంటి శతీష్. ఎ ఎస్ఐ ఎండి హిదాయత్ ఆలీ, హెడ్ కానిస్టేబుల్, బి వెంకటయ్య, కాంస్టేబుల్ ఈర్య నాయక్. కళ్యాణ్, విజయ్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపాల్ నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ ఎరుకల సమ్మయ్య గౌడ్ యూత్ ఉపాధ్యక్షులు ఆవుల మహేష్ యాదవ్, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మార్పీఎస్ ఆలేరు మండల నూతన కన్వీనర్‌గా కందుల నర్సింగ్ రావ్ నియామకం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 16:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల ఎమ్మార్పీఎస్ నూతన కన్వీనర్ గా మంతపురి గ్రామానికి చెందిన కందుల నర్సింగ్ రావ్ మాదిగను ఎమ్మార్పియస్ యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జీ బిర్రు మహేందర్ మాదిగ, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగలు నియమించి నియామాక పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కందుల నర్సింగ్ రావ్ మాదిగ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యత ప్రకారం గ్రామ గ్రామన ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఎమ్మార్పియస్ ను బలోపేతం చేస్తానని నియమించిన నాయకులకు ధన్యవాదములు తెలిపారు.

# సంపండవర్గాల ప్రజలను మోసం చేసింది రేవంత్ రెడ్డి ప్రభుత్వం ! బిఆర్ఎస్ నాయకులు కర్రె చంద్రశేఖర్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 16:** గ్రూప్- 1 పరీక్షలలో చోటు చేసుకున్న అవకతవకలపై వెంటనే సిబిఐతో విచారణ జరిపించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.మంగళవారం రోజున మల్లాపురం గ్రామంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటే స్కామ్ల ప్రభుత్వమని మరోసారి రుజువైందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం మరో ఉన్నత న్యాయస్థానం కూడా ఈ పరీక్షలో అనేక అవకతవకలు జరిగాయని స్పష్టంగా చెబుతున్నారు. ఒక పోస్టుకు మూడు నుంచి ఐదు కోట్ల రూపాయలకు అమ్ముకున్నారన్న ఆరోపణలు వేల్వడుతున్నాయి అని అన్నారు. ఏ ఒక్క వర్గానికి న్యాయం చేసినట్టుగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం లేదు. రైతులకు యూరియా కష్టాలు తెచ్చిన రైతు ద్రోహి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనారోగ్యంతో బాధపడుతున్న రోగులకు సరైన వైద్యం అందించకుండా ఆరోగ్యశ్రీ బిల్లులు పెండింగ్ పెట్టి ప్రజలను ఇబ్బందులకు గురి చేసిన ఆరోగ్య ద్రోహి రేవంత్ రెడ్డి ప్రభుత్వం. విద్యార్థులకు స్కూల్లో సరైన భోజనం అందించకుండా వారిని ఇబ్బందులకు గురి చేశారు. ఉన్నత విద్యా కళాశాలలకు ఫీజు రియంబర్స్మెంట్ అందించకుండా వారిని ఇబ్బందులకు గురిచేసినా విద్యా ద్రోహి రేవంత్ రెడ్డి ప్రభుత్వం. ఉద్యోగులకు సరైన సమయానికి జీతాలు ఇవ్వకుండా ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేసిన ఉద్యోగ ద్రోహి రేవంత్ రెడ్డి ప్రభుత్వం. సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇలాంటి అవినీతి పరమైన చర్యలకు ప్రభుత్వం సిగ్గుతో తలవంచు కోవలసిందన్నారు. నిజాయితీగా ఏండ్ల తరబడి నిరుద్యోగా విద్యార్థులు కష్టపడి చదివి పరీక్షలు రాసిన నిరుద్యోగులకు అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే నిరుద్యోగులకు మరియు రైతులకు విద్యార్థులకు క్షమాపణ చెప్పి సిబిఐతో విచారణ ప్రారంభించాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగుల విషయంలో కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే నిరుద్యోగులు పక్షాన ఆందోళన చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో మల్లాపురం బీఆర్ఎస్ నాయకులు , ఒగ్గు ఉపేందర్, కర్రే లింగస్వామి, కర్రె చింటూ, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం

**మండల కాంగ్రెసు పార్టీ కార్యాలయం వద్ద జాతీయ పతాక ఆవిష్కరణ**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 16:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో 17.09.2025 గురువారం నాడు మన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకల సందర్భంగా మన ఆత్మకూరు ఎం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట ఉదయం 10:00 గంటలకు జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుంది. కావున మండల కాంగ్రెస్ పార్టీ తాజామాజీ ప్రజా ప్రతినిధులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామ శాఖల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు,అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు,అభిమానులు అందరూ తప్పకుండా సకాలంలో హాజరు కాగలరని మండల కాంగ్రెసు పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి ప్రకటనలో తెలిపారు.

# పాపన్నపేట మండల యుటిఎఫ్ అధ్యక్షులుగా భూషణం



**తొలి అక్షరం/పాపన్నపేట, సెప్టెంబర్ 16:** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అధ్యక్షులుగా భూషణం ఎన్నిక య్యారు. ఈ మేరకు కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా భూషణం, ప్రధాన కార్యదర్శిగా రఫీక్ ,కోశాధికారిగా కెవిఆర్ నాయుడు, ఉపాధ్యక్షులుగా బాబు, వనిత సులక్ష్మి, జిల్లా కార్యదర్శులుగా అనిల్ కుమార్, శ్రావణ్ కుమార్ , మండల కార్యదర్శులుగా మోహన్ రావు, వెంకటేష్, ఎల్లయ్య, నవీన్ కుమార్, లక్ష్మణ్ కుమార్ మొదలగు వారిని ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భీమ్లా వ్యవహరించారు. ఎన్నికల అధికారిగా జిల్లా ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి వ్యవహరించారు.

# పులిగిల్లలో క్రీడోత్సవాలు సందర్భంగా మాజీ సర్పంచ్ కొమ్మిడి లక్ష్మారెడ్డిని సన్మానించిన జిల్లా విద్యాధికారి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 16:** యాదాద్రి వలిగొండ మండలం పులిగిల్ల గ్రామంలో మంగళవారం రోజున జిల్లా స్థాయి పాఠశాలల కబడ్డీ క్రీడోత్సవాలు పులిగిల్ల మాజీ సర్పంచ్ కొమ్మిడి లక్ష్మారెడ్డిని సన్మానించిన ముఖ్య అతిథి జిల్లా విద్యాధికారి సత్యనారాయణ, మండల విద్యాధికారి భాస్కర్ ఉపాధ్యాయ బృందం.

# సాక్షి రిపోర్టర్ కుమార్తె జన్మదిన వేడుకల్లో పాల్గొన్న టిజేయు జిల్లా అధ్యక్షులు షానూర్




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 16:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలానికి చెందిన సాక్షి రిపోర్టర్ లోడే చంద్రశేఖర్ గౌడ్- శ్రీలత దంపతుల కుమార్తె లోడే సుదీక్ష గౌడ్ మొదటి జన్మదిన వేడుకలు భువనగిరి పట్టణంలోని ఎస్ వి గెస్ట్ హౌస్ లో ఘనంగా జరిగాయి. ఈ జన్మదిన వేడుకలల్లో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. వారితోపాటు జర్నలిస్టు విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శులకు ఫీల్డ్ అసిస్టెంట్లాకు సమీక్ష సమావేశం





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 16:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మంగళవారం రోజున మండల పరిషత్ కార్యాలయంనందు ఉపాధి హామీ సిబ్బందికి, పంచాయతీ కార్యదర్శులకి సమీక్షా సమావేశం నిర్వహించిన ఎంపీడీఓ జె రాములు నాయక్, ఈ సమావేశంలో ఎంపిఓ జె పద్మావతి, ఏపీఓ బి రమేష్, ఈసీ ఎస్ శ్రీనివాస్, టీఏలు మల్లేష్, యాదిరెడ్డి, శ్రీశైలం, నిర్మల, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు అభివృద్ధిపై యువతకు అవగాహన





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 16:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం సర్వేపల్లి గ్రామంలో బోస్కో సేవ కేంద్రం సౌజన్యంతో మీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అభివృద్ధి యువతపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. మంచి పరిసరాల విద్యాభివృద్ధి సంస్థ అధ్యక్షులు కానుగంటి శ్రీశైల మాట్లాడుతూ లింగ సమానత్వం సాధనలో యువతీ యువకుల పాత్ర ముఖ్యమైనది. సాంప్రదాయం లింగసమానం అవకాశాలు విద్య మరియు నైపుణ్యాలపై దృష్టి సాధించాలని అన్నారు.తెలంగాణ కో ఆర్డినేటర్ అర్కల శిరీష మాట్లాడుతూ విద్య ఆరోగ్యం ఉద్యోగాలు మరియు ఇతర సామాజిక ఆర్థిక రంగాల్లో స్త్రీ పురుషులు సమానత పెంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యువతీ యువకులు బాలల హక్కుల పరిరక్షణ వేదిక మండల కో ఆర్డినేటర్ మచ్చ రమేష్ పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన రీజినల్ చైర్ పర్సన్ రవిందర్




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 16:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణానికి చెందిన రీజనల్ చైర్ పర్సన్ వాసవి క్లబ్ యాదాద్రి భువనగిరి జిల్లా 104 ఏ ఆర్ సి 4 తాటిపల్లి రవీందర్ మంగళవారం రోజున జిల్లా కలెక్టర్ హనుమంతరావుని మర్యాద పూర్వకంగా కలిసి జిల్లాలోని పలు సమస్యలను వివరించి పరిష్కరించాలని కోరారు.

## పాములు కనిపిస్తే సంప్రదించగలరు

**- వెంకట్ స్నేక్ క్యాచర్**

**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 16:** పాములు ప్రకృతికి ఎంతో అవసరం అని స్నేక్ వెంకట్ తెలిపారు. మండలంలోని జనంపల్లిలో ఓ ఇంటి వద్ద ప్రవేశించిన నాలుగు అడుగుల తాసు పామును వెంకటేష్ సమాచారం మేరకు గ్రామానికి వచ్చి పామును మంగళవారం పట్టుకొని అడవి ప్రాంతంలో వదిలేశాడు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ చిన్ననాటి నుండి పాములను చంపడం కాకుండా వాటికి ప్రాణం బిక్ష పెట్టాలనే దృఢ సంకల్పంతో పనిచేస్తున్నట్లు ఆయన తెలిపారు. బంధించిన పాములను జనావాసాలకు దూరంగా వదిలిపెడతామని తెలిపారు. సంఘటన జరిగిన సందర్భంలో పలువురు వెంకటేష్ ని అభినందించారు తనను సంప్రదించాలంటే ఈ నెంబర్ ను, నెంబర్: 7995588770 సంప్రదించాలని వెంకటేష్ కోరారు.



## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 16:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా ఆత్మకూరు(ఎం)మండలంలోని కూరెళ్ళ పల్లెర్ల పలు గ్రామాలతో పాటు మండల కేంద్రంలో తెలంగాణ రైతంగ సాయుధ పోరాట యోధులు కామ్రేడ్ గుర్రం యాదగిరి రెడ్డి,కామ్రేడ్ చాకలి (చిట్యాల )ఐలమ్మ,కామ్రేడ్ బొమ్మగాని ధర్మబీక్షం విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఉప్పల ముత్యాలు మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం,వెట్టి చాకిరీ విముక్తి కోసం,తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు జరిగినటువంటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను నేడు కేంద్రాన్ని పాలిస్తున్నటువంటి భారతీయ జనతా పార్టీ వక్రీకరిస్తూ హిందూ ముస్లింల మధ్య జరిగిన పోరాటంలా చిత్రీకరిస్తున్నారనీ, ఆనాడు నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా సాయుధ పోరాటంలో పాల్గొన్న మగ్దూం మోహినోద్దీన్,షేక్ బందగి,శోయ బుల్లాఖాన్ వారు ముస్లింలు కాదా అని ప్రశ్నించారు.చరిత్ర ఒక రకంగా ఉంటే వారి పబ్బం గడపడం కొరకు చారిత్రాత్మకమైన పోరాటాన్ని ఈ రకంగా వాడుకోవడం ప్రజలు సహించరని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను నేటి యువతకు తెలిసే విధంగా పాఠ్యాంశాలలో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీ సాగించినటువంటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 4500 మంది కమ్యూనిస్టు నాయకులు అమరులైనారు. 3000 గ్రామాలను విముక్తి చేసి పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన ఘన చరిత్ర కమ్యూనిస్టులది అని ఆయన అన్నారు.సెప్టెంబర్ 17న తెలంగాణ విలీన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మారుపాక వెంకటేష్, సిపిఐ పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు జల్ది రాములు, జక్క దయాకర్ రెడ్డి,గుర్రం రాజమణి,సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు యాస బుచ్చిరెడ్డి,సోలిపురం లింగారెడ్డి, కసరబోయిన సత్తయ్య,కలవల నరసయ్య,బొబ్బల లాల్ రెడ్డి, సిపిఐ నాయకులు సుల్తాన్ పురుషోత్తం,మజ్జిగ నరసయ్య, అంబుజు రాములు,దుర్గపతి నరసింహ, గోపాల్, వీరస్వామి, రాములు పాల్గొన్నారు

## ఐదో రోజు అట్లతద్ది బొడ్డమ్మ ఆడిన లిటిల్ ఫైర్ యూత్ గర్ల్స్



**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 16:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చిన్న కొర్పోల్ గ్రామంలో ఐదో నాడు అట్లతద్ది బొడ్డెమ్మ ఆడిన లిటిల్ ఫైర్ యూత్ గర్ల్స్. బొడ్డన్నను కొలిచే విధానం ఒకటో రోజు వనగాయ, రెండోరోజు రొట్టెలు, మూడవరోజు ముద్దలు, నాలుగో రోజు నాన బియ్యం, ఐదో రోజు అట్లు, ఆరో రోజు అలిగిన బొడ్డెమ్మ అరియం లేదు, ఏడవ రోజు వెన్న ముద్దలు,8వ రోజు ముద్దపప్పు,9 వ రోజు సద్దుల బతుకమ్మ, ఎంగిలిపూల బతుకమ్మ సద్దన్నం బతుకమ్మ ఆటలతో కోలాటం పాటలతో బతుకమ్మ బొడ్డెమ్మ పాటలతో లిటిల్ ఫైర్ గర్ల్స్ యూత్ ఆడి,పాడడంవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు పిట్టల అక్షర,చిరబోయిన రియాన్సీ,చిరబోయిన దియాన్సీ, మాదాటి దీక్షిత, గంగపురి అక్షిత,ఎం జయ శ్రీ, ఆర్,ఋగ్వేద, కొయ్యడ మోక్షిత (నైసీ ),చిరబోయిన ఐశ్వర్య, అన్న బోయిన భవ్య శ్రీ, కొయ్యడ రవళి పిట్టల స్రవంతి, చిరబోయిన కవిత, తొగరు వెంకటమ్మ, గంగపురి, కొయ్యడ యాకమ్మ, కొయ్యడ సంధ్య, స్రవంతి,, లావణ్య, తదితరులు బొడ్డే పాటలు ఏడాదికి ఒకసారి కనుల విందుగా ఆటపాటలతో బొడ్డెమ్మను కొలవడం జరిగింది.

## అవకాశం ఇస్తే గ్రామానికి సేవ చేస్తా...

**• గ్రామంలో నాణ్యమైన విద్యతో పాటు నాణ్యమైన వైద్యం అందిస్తా.. • సామాజిక సేవా కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఇంద్రపాలనగరం గర్దాసు విక్రమ్**










**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 16:** ఇంద్రపాలనగరం టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గర్దాసు విక్రమ్ సామాజిక సేవ కార్యక్రమంలో ముందు వరుసలో ఉన్నాడు విద్యా రంగంలో యువకులను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో రాబోయే తరాలకు చక్కని విద్య గ్రామీణ స్థాయిలో అందిస్తే వారు ఉన్నత స్థాయి చదువులు చదువుకోవడానికిమొదటి మెట్టుగా ప్రాథమిక విద్య ఉంటుందని గ్రామంలో పదవ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాల ఉండడం గత విద్యా సంవత్సరం 100 కు 100% పదవ తరగతి విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం చాలా మంచి విషయమని ప్రతి విద్యార్థికి కార్పొరేట్ స్థాయిలో విద్య అందించే ప్రభుత్వ పాఠశాలలో తన వంతుగా 150 మంది విద్యార్థులకు షూస్ అందించడం మంచి కార్యక్రమాన్ని అదేవిధంగా గ్రామంలో ఎంతో సేవలు చేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది కష్టపడే విధానం చూసి వారికి తప్పకుండా మంచి బట్టలు అందించాలనే లక్ష్యంతో వారికి ఇవ్వడం చాలా మంచి విషయమనిగ్రామంలో వినాయక చవితి సందర్భంగా గణేష్ నవరాత్రులు యువకులను ప్రోత్సహించడమే లక్ష్యంగా అన్నదానం చాలా గొప్ప విషయమని యువకులను ప్రోత్సహించడానికి సొంత ఖర్చులతో అన్నదాన కార్యక్రమాలు చేయడం చాలా గొప్ప విషయమని ఇంటి పెద్దను కోల్పోయి ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న కుటుంబాలకు అండగా నేను ఉంటా అని వివిధ సామాజిక కార్యక్రమాల్లో వారికి ఆర్థిక సహాయం చేయడం అతని మంచి మనసుకు నిదర్శనం అని సామాజిక కార్యక్రమాలు చేయడం చాలా గొప్ప విషయమని గ్రామ ప్రజలు అవకాశం ఇస్తే విద్యార్థులకుప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ విద్యతో సమానంగా విద్య అందిస్తానని గ్రామ ప్రజలకు నాణ్యమైన వైద్యం గ్రామంలో ఏర్పాటు చేయిస్తానని గ్రామానికి సేవ చేస్తానని తెలిపినారు

## సెప్టెంబరు 17ని ప్రభుత్వం తెలంగాణ విమోచన దినంగా జరిపించాలని తహసీల్దార్‌కి వినతిపత్రం అందచేత



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 16:** మన భారతదేశ మాజీ కేంద్ర హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ దృడ సంకల్పంతో తెలంగాణలో రజాకారుల నిజాం నిరంకుశ పాలన నుండి విముక్తి కల్పించి దేశంలో అంతర్భాగం చేసినటువంటి సెప్టెంబర్ 17వ తేదీని తెలంగాణ విమోచన దినంగా ప్రభుత్వం అధికారికంగా జరిపించాలని మంగళవారం రోజు ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మండల బిజెపి అధ్యక్షులు గజరాజ్ కాశీనాథ్ ఆధ్వర్యంలో మండల తహసీల్దార్కి మెమొరండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల బిజెపి ప్రధాన కార్యదర్శి రాగటి మత్స్యగిరి,జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి బండారు సత్యనారాయణ, మండల బీజేవైఎం అధ్యక్షులు పైల్ల ప్రశాంత్, మండల బీజేవైఎం ప్రధాన కార్యదర్శి లోడి మహేష్, జిల్లా నాయకులు మజ్జిగ నరేష్ , బూత్ అధ్యక్షులు లోడి వెంకటయ్య, యాస వెంకట్ రెడ్డి, మండల నాయకులు బబ్బురి శివలింగం, బాల నర్సయ్య గౌడ్, కోరే లక్ష్మణ్ , మైనారిటీ నాయకులు అబ్బాస్, బీజేవైఎం నాయకులు బొజ్జ పవన్, పంజాల వివేకానంద్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కురుమ సంఘం అధ్యక్షుడిగా కోరే లక్ష్మణ్ ఓల్డ్ సిటీ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడిగా పంజాల వివేకనంద్ గౌడ్ ఎన్నిక

**• సన్మానించిన బిజెపి మండల పార్టీ**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 16:** ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో కురుమ సంఘం అధ్యక్షులుగా బిజెపి నాయకుడు కోరే లక్ష్మణ్ ఏకగ్రీవంగా ఎన్నిక మరియు ఓల్డ్ సిటీ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులుగా పంజాల వివేకానంద్ గౌడ్ ఎన్నిక అయిన సందర్భంగా బిజెపి పార్టీ తరపున చిరు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు గజరాజ్ కాశీనాథ్, మండల ప్రధాన కార్యదర్శి రాగటి మత్స్యగిరి గౌడ్, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి బండారు సత్యనారాయణ, బీజేవైఎం అధ్యక్ష కార్యదర్శులు పైల్ల ప్రశాంత్, లోడి మహేష్ గౌడ్, జిల్లా నాయకుడు మజ్జిగ నరేష్ ,బూత్ అధ్యక్షులు లోడి వెంకటయ్య గౌడ్, మండల నాయకులు బబ్బురి శివలింగం గౌడ్, మైనారిటీ మండల నాయకుడు ఎండి అబ్బాస్, బీజేవైఎం మండల మండల నాయకులు బొజ్జ పవన్, మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## త్రిశక్తి ఆలయానికి శ్రీ సాయికృష్ణ ఎల్డర్ కేర్ హోమ్స్ సేవా సంస్థ విరాళం అందజేత





**తొలి అక్షరం :యాదాద్రి వలిగొండ సెప్టెంబర్ 16:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం స్థానిక నాగారం గ్రామంలో నెలకొన్న శ్రీ సాయి కృష్ణ ఎల్డర్ కేర్ హోమ్స్ సేవా సంస్థ వారు వలిగొండలోని త్రిశక్తి క్షేత్రంలో నవరాత్రోత్సవాల సందర్భంగా భక్తుల సౌకర్యార్థం దేవాలయం గేటు వద్ద నుండి ధ్వజస్తంభం వరకు గల ప్రాంతంలో బండలు వేయడానికి పూర్తి ఆర్థిక సహకారం అందజేశారు.అమ్మవారి అనుగ్రహంతో ఇటువంటి సేవ చేయడం చాలా ఆనందంగా ఉందని, ఇది అమ్మవారు కలిగించిన అదృష్టంగా భావిస్తున్నామని సదరు దాతలు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. దేవాలయాలు మన సనాతన ధర్మానికి పట్టుకొమ్మలని, వాటిని సంరక్షించుకోవడం మన కర్తవ్యమని వారు అభిప్రాయపడ్డారు. ఎల్లపుడూ ఇలా సేవ చేసే భాగ్యం కలిగించాలని సంస్థ వారు ఈ సందర్భంగా అమ్మవారికి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు,దేవాలయ అర్చకులు పాల్గొన్నారు.

## ఓజోన్ పొరను సంరక్షించండి- భవిష్యత్తును భద్రపరచండి






**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 16:** షాద్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం నా ఓజోన్ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కావేరి, బిందు, దీప్తి ,అలీ అక్షిత, విద్యార్థులు పోస్టర్ ప్రజెంటేషన్ చేశారు. కావేరి ,అక్షిత, అలీ చాంద్, విద్యార్థులు ఉపన్యసించారు. విద్యార్థి చాంద్ ఓజోన్ పొరపైన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ప్రిన్సిపల్ డాక్టర్ కమల మాట్లాడుతూ ఓజోన్ పొరను రక్షించుకోవాలని అది మన భవిష్యత్తును భద్రపరుస్తుందని తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ పి .శ్రీనివాసులు మాట్లాడుతూ 1980 ప్రాంతంలో అంటార్కిటికా ప్రాంతంలో ఓజోన్ పొరకు చిల్లులు పడిందని దానివలన ఓజోన్ పొర క్షీణత పైన శాస్త్రవేత్తలు దృష్టి సారించి ఓజోన్ క్షీణతకు గల కారణాలు మరియు దాని నివారణ మార్గములు తెలుసుకోవడం జరిగినది అని తెలిపారు. ఐక్యూఏసి కోఆర్డినేటర్ శ్రీ దేవయ్య మాట్లాడుతూ 1987 లో జరిగిన మాంట్రియల్ ఒడంబడిక లో వివిధ దేశాలు ఓజోన్ పొర క్షీణించకుండా తీసుకోవలసిన నివారణ చర్యల గురించి చర్చించడం జరిగినదని తెలిపారు.రసాయన శాస్త్ర అధ్యాపకురాలు శ్రీమతి జ్యోతి మాట్లాడుతూ ఓజోన్ పొర క్షీణించడం వలన అతినీలలోహిత కిరణాలు భూమికి చేరి జీవకోటికి హాని కలగచేస్తాయని తెలిపారు.అర్థశాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ ఓజోన్ పొరను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని ఆ దిశగా విద్యార్థులు కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సుస్మిత, అనురాధ, చామంతి, నాగలింగం ,సందీప్ మురళి అధ్యాపకులు మరియు విద్యార్థు లు పాల్గొన్నారు.

# జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా అకాడమీ తిమ్మాపూర్ విద్యార్థుల ప్రతిభ




**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 16:** షాద్ నగర్ రామ్ మందిరంలో బాలరాజ్ మాస్టర్ నిర్వహించిన స్టేట్ లెవెల్ ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ 2025 ఛాంపియన్షిప్ నిర్వహించినారు అందులో రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండల్ మున్సిపాలిటీ తిమ్మాపూర్ గ్రామానికి చెందిన కరాటే విద్యార్థులు పాల్గొన్నారు కరాటే విద్యార్థులు అత్యంత ప్రతిభను కనబరిచి మెడల్స్ ని సాధించినారు. మొదటి స్థానంలో గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులు శివ.గీతేశ్వర్. వాసుదేవ్. సంజయ్ రెండవ స్థానంలో హర్ష. అవినాష్. మీనా.మూడవ స్థానంలో ప్రశాంత్. శ్రీ వర్ధన్. రహిమత్అలీ కైవసం చేసుకున్నారు. గెలిచిన విద్యార్థులకు తాండ్ర విశాల మేడం చేతుల మీదుగా మెడల్స్ ని అందుకున్నారు. తాండ్ర విషయాల మేడం మాట్లాడుతూ చదువుతోపాటు కరాటే చాలా అవసరం అని చెప్పారు గెలిచిన విద్యార్థులను మరియు కరాటే మాస్టర్ శివకృష్ణ గౌడ్ ని అభినందించారు.

# షాద్ నగర్ పట్టణంలోని 8వ వార్డులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 16:** షాద్ నగర్ మున్సిపాలిటీ లో 8వ వార్డు అయ్యప్ప కాలని,ఆర్టీసీ కాలనీ లో తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నిధుల ద్వారా మంజూరైన 80.0 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ గారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను పరిష్కరించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.షాద్ నగర్ మున్సిపల్ అభివృద్ధికి తమ వంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుందని,భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులను చేపడతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సునీత, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం,షాద్ నగర్ గ్రంధాలయం కమిటీ చైర్మన్ మదన్ మోహన్ రెడ్డి,నేతలు అగ్గనూర్ బస్వం,చెంది తిరుపతి రెడ్డి,మహ్మద్ ఇబ్రహీం,వర్ష గౌడ్,జయ ప్రకాష్, అందే మోహన్,అందే శ్రీకాంత్ , కొప్పునూరి ప్రవీణ్, మురళీమోహన్,మాధవులు యాదవ్,అర్జున్ లక్ష్మణ్,దిలీప్, చంద్రశేఖర్,రవితేజ ,శ్రీశైలం గౌడ్,మసూద్ ఖాన్ శ్రీనివాస్,కాలనీ వాసులు సాయి కృష్ణ,దాసా కృష్ణయ్య,అనిల్ కుమార్, అరుణ్,శేఖర్,రాజు,కోట లింగం, రఘు, సాయిరామ్, సాయి,తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీలకు అండగా సూర్యచంద్రుల్లా మీ వెంటే..!

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి**

**జేపీ దర్గాలో మిలాద్ ఉన్ నబీ వేడుకలు**

**హాజరైన మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ సాదిక్, మహమ్మద్ ఇబ్రహీం తదితరులు..**






**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 16:** సూర్యచంద్రుల్లా నిత్యం మీ వెంటే ఉంటామని ముస్లిం మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం సహకారంతో కట్టుబడి ఉంటామని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే, చౌలపల్లి ప్రతాప్ రెడ్డిలు అన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ పరిధిలోని కొత్తూరు మండలం హజరత్ జహంగీర్ పీర్ దర్గాలో హజరత్ మహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం మిలాద్ ఉన్ నబి జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా స్థానికులు దర్గావాసులు తదితరులు మిలాద్ ఉన్ నబీ వేడుకల ఉత్సవాలు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి తోపాటు కొత్తూరు మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ మైనార్టీ నేత మహమ్మద్ ఇబ్రహీం తదితరులు హాజరయ్యారు. అనంతరం జహంగీర్ బురాన్ బాబాలకు దట్టిలతో మొక్కులు చెల్లించారు. సూర్యచంద్రులు ఉన్నట్లుగానే ముస్లిం మైనార్టీ సోదరులకు ఎల్లవేళలా అండగా ఉంటామని మైనార్టీల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఈ సందర్భంగా వారు అన్నారు. మిలాద్ ఉన్ నబీ పురస్కరించుకొని మహా తాత్వికవేత్త సామాజికవేత్త ముస్లిం సమాజ నిర్మాణవేత్త మహమ్మద్ ప్రవక్త నడిపించిన మార్గంలో ప్రతి ఒక్కరు నడిస్తే సమాజం బాగుపడుతుందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. అనంతరం వారిని ఘనంగా సన్మానించారు. భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం కార్యక్రమాన్ని చేపట్టారు.

# గొర్రెలు, మేకల దొంగల ముఠా అరెస్ట్

- షాద్ నగర్ లో ఏడుగురు ముఠా సభ్యుల రిమాండ్
- రెండు జిల్లాలలో భారీగా మేకల, గొర్రెల దొంగతనం
- రూ.2.62 లక్షల నగదు, నాలుగు వాహనాలు, 7 మొబైల్ లు, 4 కార్లు స్వాధీనం..
- మీడియా సమావేశంలో షాద్ నగర్ ఏసిపి ఎస్. లక్ష్మీనారాయణ వెల్లడి
- జల్సాల కోసం చిల్లర దొంగతనాల వైపు యువత..
- దొంగతనాలకు తెర దించిన షాద్ నగర్ పోలీసులు..




**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 16:** కార్లు వేసుకొని సాయంత్రం వేళ సరదాగా బయటికి వెళ్లాలి.. మేకలు, గొర్రెల గుంపులు ఎక్కడెక్కడ ఉన్నాయో వెతకాలి.. అర్ధరాత్రి అటాచ్ చేసి సైలెంట్ గా దోచేయాలి.. జియాగూడ మార్కెట్ కు తీసుకువెళ్లి అమ్మేయాలి.. చిల్లర దొంగతనాలకు అలవాటు పడ్డ యువత ఒక ముఠాగా మారి చేస్తున్న ఈ ఆగడాలకు షాద్ నగర్ పోలీసులు తెరదించారు. రెండు జిల్లాలలో వివిధ చోట్ల దొంగతనాలకు పాల్పడ్డ ఈ ముఠా కు సంబంధించిన వివరాలను ఏసీపీ లక్ష్మీనారాయణ, పట్టణ సీఐ విజయ్ కుమార్ మీడియా సమావేశంలో తెలియజేశారు. వికారాబాద్ జిల్లా పరిగి మండలం తో పాటు, కర్ణాటక , హైదరాబాదులోని పహాడీ షరీఫ్ ప్రాంతానిలకు చెందిన మహమ్మద్ ఫిరోజ్ (24), అబ్దుల్ కలీం (25), మొహమ్మద్ సోహెల్ (24), షేక్ రవూఫ్ (23), మహమ్మద్ జమీర్ (26), మహమ్మద్ ఆరిఫ్ (25), షేక్ హసీనుద్దీన్ (22), కోయల్ కార్ సాయికిరణ్ (30)లు ఈ దోపిడీ ముఠాలోని సభ్యులు. చిన్నతనం నుంచి చెడు స్నేహాలకు అలవాటు పడి మత్తుపదార్థాలకు బానిసలైన ఈ యువకులు డబ్బు కోసం ఈ మార్గాన్ని ఎంచుకున్నారు. ఇందుకోసం నాలుగు వాహనాలను తమకు అందుబాటులో పెట్టుకున్నారు. ఆయా వాహనాలలో రోజు తిరిగి మేకలు ఎక్కడెక్కడ ఉన్నాయో వెతికి రాత్రి కాగానే ఒక డీసీఎం తీసుకుని వెళ్లి మేకలను అందులో ఎక్కించి జియాగూడ మార్కెట్లో అమ్మి వేయడం వీళ్లు దినచర్యగా పెట్టుకున్నారు. ఈ క్రమంలోనే షాద్ నగర్ పరిధిలో చించోడులో 28, వెలిజర్లలో 8, చౌదరిగుడాలో 8, ఎల్కిచర్లలో 23, కొందుర్గు మండలం తంగెడపల్లిలో 8, వెంకిర్యాలలో 9, పరిగి మండలంలో కోటివాడలో 12, సుల్తాన్ పూర్ లో 30, దోమ మండలం పుదంతారావు పల్లి లో 15, జధిరసం పల్లిలో ఆరు మేకలు, గొర్రెలను దొంగిలించారు. ఇదే రీతిన ఈనెల 14వ తేదీన పురపాలక పరిధిలోని సోలిపూర్ వద్ద దొంగతనానికి పాల్పడుతుండగా షాద్ నగర్ పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. శంషాబాద్ డిసిపి రాజేష్ పర్యవేక్షణలో సాగిన ఈ విచారణ సిపిఎస్ డిసిపి ముత్యంరెడ్డి, అడిషనల్ డీసీపీ పూర్ణచంద్రరావు, శంషాబాద్ అడిషనల్ డీసీపీ రామ్ కుమార్, శ్రీలక్ష్మి ల నేతృత్వంలో విచారణ కొనసాగింది. షాద్నగర్ ఏసిపి లక్ష్మీనారాయణ, పట్టణ సీఐ విజయ్ కుమార్,డిటెక్టివ్ సిఐ వెంకటేశ్వర్లు లో ఆధ్వర్యంలో ఎస్సై లు పవన్ కుమార్, అవినాష్ బాబు, శ్రీనివాస్, భూపాల్, శివారెడ్డి, సిబ్బంది కుమార్, మహేందర్, జాకీర్, నవీన్, రమేష్, రవి, భీమయ్య, రవీందర్, కరుణాకర్, మోహన్ లాల్, జాకీర్, రాజు, సంతోష్ పాల్గొన్నారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు వెల్లడించారు.

# రజకుల అభివృద్ధికి కృషి: మంత్రి పొన్నం ప్రభాకర్

**సెక్రటేరియట్‌లో గ్రేటర్ హైదరాబాద్ రజకుల అభివృద్ధి, సమస్యలపై నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్**



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 16:** నేడు హైదరాబాద్ లోని సెక్రటేరియట్ లో గ్రేటర్ హైదరాబాద్ రజకుల అభివృద్ధి ,సంక్షేమం పై బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ అధ్యక్షత ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో గ్రేటర్ హైదరాబాద్ లో ధోబీ ఘాట్ ల నిర్వహణ, అభివృద్ధి ,అలాగే మౌలిక సదుపాయాల కల్పన పై ప్రత్యేకంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ...ధోబీ ఘాట్ల శాశ్వత స్థలాలకు ప్రహరీ గోడ నిర్మాణానికి మంజూరైన నిధులను వాడుకొని త్వరిత గతిన పనులు చేపట్టాలని కోరారు. రజక సంఘం ప్రతినిధుల విజ్ఞప్తులను పరిశీలించి త్వరగా పరిష్కరించాలని హైదరాబాద్ కలెక్టర్ గారిని ఆదేశించారు. ఈ సభలో షాద్ నగర్ ఎమ్మెల్యే , ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ గారు మాట్లాడుతూ...ఎన్నో ఏండ్లుంగా పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించుటకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ కలెక్టర్ దాసరి హరి చందన,బీసీ వెల్ఫేర్ కమిషనర్ బాల మాయ దేవి,తెలంగాణ రజక సహకార సంఘాల సమాఖ్య లిమిటెడ్ ఎండీ చంద్రశేఖర్, అదనపు సంచాలకులు ఆశయ్య, ఆర్డీఓ రామకృష్ణ, రజక సంఘం ప్రతినిధి నరసింహ,కోట్ల శ్రీనివాస్,సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శి వెంకట్రాంకు శ్రద్ధాంజలి ఘటించిన పీసీసీ సభ్యులు రంజిత్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 16:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణానికి చెందిన గ్రామపంచాయతీ కార్యదర్శి కొర్ర వెంకట్ రామ్ రోడ్డు ప్రమాదంలో మరణించగా, భౌతిక గాయంపై పూలమాలవేసి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించిన పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్,మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు,రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి,మండల కాంగ్రెస్ కోశాధికారి కెవి సుబ్బారెడ్డి, సీనియర్ నాయకులు దంతాల అశోక్, వజ్రాల వెంకట్ రెడ్డి, మడి పెళ్లి మాజీ సర్పంచ్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 16:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని రెడ్లవాడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కప్పల నరేష్-మౌనిక ల కుమారుడు మొదటి పుట్టినరోజు వేడుక పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్ లో హాజరై చిన్నారిని ఆశీర్వదించిన పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్న కేశవులు, నెక్కొండ పట్టణ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ,కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్, మాదాటి శ్రీనివాస్,మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,కొత్తపల్లి రత్నం,మాజీ ఎంపీటీసీ బట్టు రాములు,మాజీఉప సర్పంచ్ బర్ల వీరభద్రయ్య,రావుల బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# టిపిసిసి సభ్యులు పెండెం రామనంద్‌కి జన్మదిన శుభాకాంక్షలు

**- తెలియజేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కిఅశోక్. మైపాల్ రెడ్డి**



**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 16:** వరంగల్ జిల్లా నర్సంపేట పీసీసీ సభ్యులు పెండెం రామనంద్ జన్మదినం సందర్భంగా నర్సంపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్,నెక్కొండ మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం బారులు, తీరిన రైతులు.......

**తొలి అక్షరం :యాదాద్రి వలిగొండ సెప్టెంబర్, 16:** ఈరోజు యూరియా కోసం తెల్లవారుజామున, భారీగా రైతులు, క్యూలైన్లో వేచి ఉన్నారు, యూరియా దొరక్కుండా రైతులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు యురియాను సక్రమంగా రైతులకు అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు, స్థానిక గౌరవ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, తక్షణమే స్పందించి సకాలంలో రైతులకు యూరియా బస్తాలను అందించాలని, రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు, ఈ కార్యక్రమంలో రైతులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





## సర్దార్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా కారంగుల సురేష్ గౌడ్

**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 16:** వరంగల్ జిల్లా నెక్కొండలో సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘము వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా కారింగుల సురేష్ గౌడ్ రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా సన్మానంచేయడం జరిగింది. కొమ్ము రమేష్ యాదవ్ నెక్కొండ పట్టణ బిఆర్ఎస్ నాయకులు , సీనియర్ న్యాయవాది, నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ దేవెనబోయిన వీరభద్రం, నెక్కొండ పట్టణ గౌడ సంఘ సభ్యుల తరపున శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## పద్మ బ్రాహ్మణ పురోహిత సంఘం వారి కార్యవర్గ సమావేశం



**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 16:** పద్మబ్రాహ్మణ పురోహిత సంఘం వారి కార్యవర్గ సమావేశం రామన్నపేట మండలం లో శ్రీ చెన్నకేశ్వర స్వామి దేవాలయంలో అధ్యక్షులు కర్నాటి నరేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేయనైనది. ఇట్టి సమావేశంలో సంఘం యొక్క అభివృద్ధి గూర్చి , పద్మబ్రాహ్మణుల యొక్క పురోహితము,మంత్రపఠన సాధన విధానాల గూర్చి చర్చించనైనది. పద్మబ్రాహ్మణుల మంత్రపఠనంలో స్వరయుక్తముగా పఠించేందుకు మెలుకువలు తెలియచేయనైనది. రానున్న రోజులలో పురోహితమును చాలా ప్రాంతములలో పద్మబ్రాహ్మణులు అందరికీ అనుకూలంగా నిర్వహించాలని తీర్మానించనైనది. ఈ సమావేశంలో జిల్లా సంఘ భవన నిర్మాణము కొరకు ప్రభుత్వాన్ని కోరనైనది. ఈ కార్యక్రమంలో ఆయిటిపాముల భీమయ్య ప్రధాన కార్యదర్శి,మిర్యాల కార్తీక్ కుమార్,గుర్రం కృష్ణ, చలమల్ల ధనుంజయ, అప్పం పృధ్వీరాజ్, పసునూరి నిత్యానందం, గౌరవ సభ్యులుగా అవురేణి కృష్ణ శాస్త్రి,వర్కాల శ్రీహరి, వర్కాల సత్యనారాయణ ఏలె వాసుదేవ్ మండల సభ్యులు,రవ్వ పాండు,జెల్ల నిరంజన్,పెండెం రవీందర్, వనం వెంకటేష్,జెల్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోషన్ భీ, పడాయి భీ పై శిక్షణ..

**షాద్ నగర్ సిడిపిఓ ఉదయ**

**అంగన్వాడి టీచర్లకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమం**



**తొలి అక్షరం/షాద్ నగర్,సెప్టెంబర్16:** షాద్ నగర్ నియోజకవర్గ కేంద్రములో ఐసిడిఎస్ సిడిపిఓ ఉదయ ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్లకు పోషన్ బి ,పడాయిబి అనే పథకం పై శిక్షణ కార్యక్రమంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ శిక్షణ మూడు రోజులపాటు కొనసాగుతాయని తెలిపారు. అంగన్వాడి టీచర్లకు కార్యక్రమం వివరాలను తెలియజేశారు. బాల్య సంరక్షణ, విద్యపై, అంగన్వాడీ వ్యవస్థపై శిక్షణ ఇచ్చారు. ఆరు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు బాల్య సంరక్షణ, విద్య, పోషకాహార సేవలను అందించడంలో నైపుణ్యాలను పెంపొందించడానికి తీసుకోవల్సిన చర్యల గురించి సీడీపీఓ వివరించారు. మానసిక మరియు శారీరక వికలాంగుల కలిగిన పిల్లలను గుర్తించడంపై శిక్షణ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అని తెలిపారు. ఈనెల 16, 17, 18 వ తేదీలలో శిక్షణ కార్యక్రమం ఉంటుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు విజయలక్ష్మీ, సంధ్య, రేవతి, లక్ష్మీబాయి, దివ్య, జ్యోష్న, వెంకటమ్మ, గీత, పద్మ, జయ, శివరాణి, సమంత, అండాలు అంగన్వాడి టీచర్లు తదితరులు, పాల్గొన్నారు.

# వికలాంగుల హక్కుల పోరాట సమితి విహెచ్పీఎస్ చేయూత పెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి సిపిహెచ్పీఎస్ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయ ముట్టడి



### పెన్షన్లు పెంచే వరకు మానవతా వాదులుగా పోరాటం చేస్తూనే ఉంటాం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 16:** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మంగళవారం రోజు వికలాంగుల పోరాట సమితి చేయూత పింఛన్ దారుల హక్కుల పోరాట సమితి ఎమ్మార్పీఎస్ - ఎంస్పీ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూరు(ఎం) మండలం తహసీల్దార్ కార్యాలయం ముట్టడి నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు - ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు వికలాంగులకు 6000 పెన్షన్ చేయూత పెన్షన్ దారులకు 4000 పెన్షన్ పెంచే వరకు పోరాటం చేస్తూనే ఉంటామని అన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యి ఇరవై నెలలు గడుస్తున్నా కూడా పెన్షన్ల మీద ఒక్క మాట కూడా మాట్లాడకుండా ఉండటం 45 లక్షల మంది పెన్షన్ దారులను మరియు కొత్తగా పెన్షన్ అప్లై చేసుకున్న పది లక్షల మందిని అన్యాయం చేయడమే అని తక్షణమే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని అన్నారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఇచ్చిన కార్యచరణలో భాగంగా మంగళవారం రోజు తాహాశీల్దార్ కార్యాలయం ముట్టడిలో వికలాంగులు మరియు చేయూత పెన్షన్ తీసుకునే పెన్షన్ దారులతో ముట్టడించామని ఈ పోరాటం ఇంతటితో ఆగిపోదని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకునే వరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వం పైన పోరాటం కొనసాగుతూనే ఉంటుందని తెలిపారు. వేలాదిమంది పెన్షన్దారులు రోడ్లపైకి వచ్చి పోరాటం చేస్తున్న కూడా నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని వైఖరి మార్చుకొని మానవత కోణంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. లేనిపక్షంలో ఈనెల 20వ తారీఖున గ్రామ గ్రామాన నిరసన వ్యక్తం చేసి ప్రభుత్వాన్ని స్తంభింప చేస్తామని అన్నారు. 45 లక్షల మంది వికలాంగులకు మరియు చేయూత పెన్షన్ దారులకు పెన్షన్లు పెంచి ఇవ్వాలని మరియు కొత్తగా పెన్షన్ కు దరఖాస్తు చేసుకున్నా పది లక్షల మందికి పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇదే వైఖరితో నిర్లక్ష్యంగా ఉంటే రాబోయే రోజులలో 55 లక్షల మంది పెన్షన్ దారులను ఏకం చేసి రాష్ట్రాన్ని అగ్నిగుండంగా మారుస్తామని అన్నారు.అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో స్థానిక అధికారిని కలసి పెన్షన్లు పెంచే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,విహెచ్పీఎస్ జిల్లా కో కన్వీనర్ లోడి ధనుంజయ్య గౌడ్,విహెచ్పీఎస్ మండల అధ్యక్షులు సిరిపురం శ్రీనివాస్,విహెచ్పీఎస్ పట్టణ అధ్యక్షులు యాస వెంకట్ రెడ్డి,పరకాల సతీష్ గౌడ్,మందుల నారాయణ,దంతురి వెంకటేష్, చిన్నం మల్లేష్,ఏషాబోయిన శ్రీలత,దుప్పల్లి లక్ష్మీ, బద్దుల గౌరమ్మ,వృద్ధుల సంక్షేమ సంఘం నాయకులు గట్టు రాములు మాదిగ,కోల మల్లేష్ గౌడ్,బొక్క యాది రెడ్డి,ఎలిమినేటి యాదయ్య,వేముల మల్లయ్య, నాతి భిక్షపతి గౌడ్,జామాండ్ల మల్లయ్య,మజ్జిగ ఐలయ్య, రాచమళ్ళ రవి,మందుల చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మెడికవర్ హాస్పిటల్స్ ఆధునిక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభం



**తొలి అక్షరం/సికింద్రాబాద్, సెప్టెంబర్ 16:** యూరప్‌లోని అతిపెద్ద హెల్త్‌కేర్ గ్రూపులలో ఒకటిగా ప్రపంచ వ్యాప్తంగా 12 దేశాలలో కార్యకలాపాలు నిర్వహిస్తూ అత్యంత హెల్త్‌కేర్ బ్రాండ్ గా గుర్తింపు పొందటంతో పాటుగా హాస్పిటల్స్ తో భారతదేశంలో ప్రముఖ హాస్పిటల్స్ చైన్ గా గుర్తింపు పొందిన మెడికవర్ హాస్పిటల్స్ ఇప్పుడు నగర వాసుల కోసం తమ 24 వ హాస్పిటల్ 300 పడకల వైద్య సేవలను సికింద్రాబాద్ కి విస్తరించింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర బొగ్గు గనుల శాఖా మంత్రి జి. కిషన్ రెడ్డి , కేంద్ర హోమ్ వ్యవహారాల శాఖా మంత్రి బండి సంజయ్ కుమార్, తెలంగాణ ఆరోగ్యశాఖ , కుటుంబ సంక్షేమ , సైన్స్ , టెక్నాలజీ దామోదర రాజనరసింహ, పొన్నం ప్రభాకర్, తెలంగాణ రాష్ట్ర రవాణా , బీసీ సంక్షేమ శాఖ మంత్రి, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి ,సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్ , సికింద్రాబాద్ ఎమ్మెల్యే టి. పద్మారావు, కార్పొరేటర్లు కూర్మ హేమలత , కొంతం దీపికా , చీర సుచిత్ర శ్రీకాంత్ పాల్గొన్నారు.జి. కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలందరికీ నాణ్యమైన వైద్యం అందించాలనే లక్ష్యంతో, మెడికవర్ హాస్పిటల్స్ సికింద్రాబాద్‌లో తమ 24వ నూతన ఆస్పత్రిని ప్రారంభించడం చాలా అభినందనీయమని ప్రజలందరికీ ప్రాథమిక వైద్యం నుంచి అత్యాధునిక చికిత్సల వరకు సమానంగా అందించాలని అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా నిర్మించిన ఈ యొక్క ముల్టీస్పెషాలిటీ ఆస్పత్రి అత్యాధునిక వైద్య పరికరాలు, నిష్ణాతులైన వైద్య బృందం కలిగిన ఈ హాస్పిటల్ రోగులకు నాణ్యమైన చికిత్స అందించాలని అన్నారు. బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ.."సాధారణ ప్రజలు కూడా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన చికిత్స పొందగలిగే అవకాశం కల్పించడం ఎంతో గొప్ప విషయం మెడికవర్ వైద్యులు సేవా దృక్పథంతో పని చేసి, సమాజంలో విశ్వాసాన్ని పెంచుతారని నాకు నమ్మకం ఉంది అని అన్నారు. దామోదర రాజనరసింహ మాట్లాడడుతూ..ఆరోగ్యరంగం అభివృద్ధి చెందితేనే ప్రజల జీవన ప్రమాణం మెరుగుపడుతుందని ఈ సికింద్రాబాద్ మెడికవర్ ఆసుపత్రి అధునాతన వైద్య సదుపాయాలతో రోగులకు అండగా నిలుస్తుందని అన్నారు. తెలంగాణ ఆరోగ్యరంగానికి ఇది మరొక ముఖ్యమైన మైలురాయి అని తెలిపారు. పోన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.."ప్రజలకు చేరువలో ఉండే ఆసుపత్రులు మాత్రమే నిజమైన ప్రజాసేవ చేస్తాయని మెడికవర్ ఈ కొత్త భవనం ద్వారా నాణ్యమైన వైద్య సేవలు అందించడానికి సిద్ధంగా ఉండటం అభినందనీయని తెలిపారు. ఇది రోగులలో విశ్వాసం కలిగించే కేంద్రంగా నిలుస్తుంది అని అన్నారు.అనంతరం మెడికవర్ హాస్పిటల్స్ ఇండియా చైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జి.అనిల్ కృష్ణ మాట్లాడుతూ.. భారత దేశంలో అగ్రగామి మల్టీనేషనల్ హాస్పిటల్ చైన్ గా ప్రస్తుతం 24 హాస్పిటల్స్ ని మేము ప్రారంభిస్తున్నందుకు సంతోషిస్తున్నామని, ప్రతి సంవత్సరం లక్షలాది మందికి ఖచ్చితమైన వైద్య సేవలను అందిస్తున్నామని, రోగి కేంద్రీకృత ఆరోగ్య సంరక్షణ పరంగా అత్యున్నత ప్రమాణాలను అనుసరించే మెడికవర్ హాస్పిటల్స్ అందుబాటు ధరల్లో ఖచ్చితమైన చికిత్సను అందించటంలో దేశవ్యాప్తంగా తన ప్రత్యేకతను నిలుపుకుందని సంతోషం వ్యక్తం చేశారు. అత్యాధునిక సాంకేతికత తో అత్యున్నత నైపుణ్యం మిళితం చేసి ఇక్కడ అందించే వైద్య సేవలు ఎంతో మందికి నూతన జీవితాన్ని అందిస్తాయని అన్నారు. అత్యంత నిష్ణాతులైన 40 మందికి పైగా డాక్టర్ల తో పాటుగా ప్రపంచస్థాయి సదుపాయాలు ఇక్కడ అందుబాటులో ఉంటాయని అన్నారు. తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణాతో పాటుగా మహారాష్ట్ర, కర్ణాటక లలో కూడా మెడికవర్ కార్యకలాపాలు నిర్వహిస్తుందని త్వరలోనే మరిన్ని రాష్ట్రాలకు విస్తరించనున్నామని ధీమా వ్యక్తం చేశారు.

# మైదం మహేష్ కుటుంబానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆర్థికసాయం



### పారిశుద్ధ కార్మికుడు మైదం మహేష్ కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగంతో పాటు ఇందిరమ్మ ఇల్లు పిల్లల చదువు ప్రభుత్వ భరించాలి. దాంతోపాటు 50 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్...

**తొలి అక్షరం/ములుగు సెప్టెంబర్ 16 :** ములుగు మండలంలోని మాధవరావు పల్లి గ్రామానికి చెందిన పారిశుద్ధ కార్మికునికి ఐదు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న మైదం మహేష్ కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆర్థిక సహాయం అందజేశారు. ములుగు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బడే నాగజ్యోతి , ములుగు జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ బాబు మంగళవారం రోజున మైదం మహేష్ నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు పోస్టల్ బాండ్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మైదం మహేష్ ఆత్మహత్య ముమ్మాటికి ప్రభుత్వ హత్యనే ఆరోపించారు. ఐదు నెలల నుండి వేతనం అందడం లేదని ములుగు మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులు మైదం మహేష్ అధికారులను కోరినా కూడా జీవితం ఇవ్వలేదని మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని ఈ ఆత్మహత్యకు కారణం కాంగ్రెస్ సర్కార్ రే కారణమని విమర్శించారు. ఇందుకు సీఎం రేవంత్ రెడ్డి మంత్రి సీతక్క బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాల్సిన సర్కార్ మహేష్ మరణ పై దుష్ప్రచారం చేయడం దుర్మార్గం అని అన్నారు. మంచినీళ్లు అనుకోని పురుగుల మందు తాగినట్టు చెప్పి ఒక ఫేక్ వీడియోని సృష్టించి సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారం చేయడం ఇంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఆదుకోవాల్సిన సర్కార్ ఇలాంటి దుర్మార్గానికి ఒడిగట్టిందని మండిపడ్డారు. తప్పుడు చర్యలతో ప్రభుత్వ ఘోర వైఫల్యాలు కప్పుపుచ్చుకోలేరని బడే నాగజ్యోతి హెచ్చరించారు. పారిశుద్ధ కార్మికునికి గత ఆరు నెలల వేతనం అందడం లేదని కూతురు వైద్యం చేయడానికి చేతులు చీల్లి గవ్వలేదని కుటుంబ పోషణ భారంగా మారింది మనోవేదనకు గురై పురుగుల మందు తాగి మైదం మహేష్ ఆత్మహత్య చేసుకోవడం తో ముగ్గురు ఆడపిల్లలు దిక్కు తోచని స్థితిలో ఉన్నప్పుడు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉందని తెలిపారు. చనిపోయిన మైదం మహేష్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవడం లేదని ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని ఉద్దేశంతో భిక్షాటన కార్యక్రమం చేసి ఆ మొత్తం వచ్చిన విరాళాలను 101116/- వారి కుటుంబానికి అందజేశామని అన్నారు. కేవలం ములుగులోనే కాదు రాష్ట్రవ్యాప్తంగా సపాయి కార్మికులకు కూడా ప్రభుత్వం జీతాలు ఇవ్వలేని పరిస్థితులలో ఉందని ఆమె ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. మైదం మహేష్ మరణంపై ఎంక్వయిరీ జరిపించాలని బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆత్మహత్య చేసుకున్న మైదం మహేష్ కుటుంబానికి ప్రభుత్వం నుంచి రూ. 50 లక్షల రూపాయల పరిహారంతో పాటు అతని భార్యకు ప్రభుత్వ ఉద్యోగం, ఇందిరిమ్మ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు వారి కుటుంబానికి 5,50,000/- రూపాయలు అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద నాయక్, ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి, పాల్లెపు శీనువాస్, లింగాల రమణారెడ్డి, లకావత్ నరసింహ నాయక్, కుడుముల లక్ష్మీనారాయణ, మాజీ జెడ్పిటిసి సకినాల భవాని, గై అశోక్ రుద్రమదేవి, ములుగు టౌన్ ప్రెసిడెంట్ చెన్న విజయ్, మాజీ జెడ్పిటిసి గోపాల్ రెడ్డి,సినియర్ నాయకులు పోమా నాయక్, మాజీ జెడ్పిటిసి సకినాల భవాని, గై అశోక్, ఎంపిటిసిల పోరం అధ్యక్షుడు పోరిక విజయ్ రామ్ నాయక్, ములుగు మండల ప్రధాన కార్యదర్శి భూక్య మురళి, ములుగు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి, ములుగు మండలం ఉపాధ్యక్షుడు కవ్వంపల్లి బాబు, బైకాని సాగర్, మల్లంపల్లి మాజీ సర్పంచ్ చంద కుమారస్వామి, మాజీ ఎంపిటిసిలు దేవినేని స్వామి రావు, గొర్రె సమ్మయ్య, గండి కుమార్, మసిపెద్ది సత్యనారాయణ రావు, జాటోత్ లాలు, జన్నారపు శీను, అనుముల సురేష్, డైరెక్టర్ వేల్పురి సత్యం, మాదం సాగర్, బుల్లెట్ ఓదెలు, ముదతనపెల్లి మోహన్,సానికొమ్ము ఆదిరెడ్డి, పాడియా చంటి, అంకుస్, లియాకత్ అలీ, భూక్య అమర్ సింగ్, గజ్జి నగేష్, ఇరుపవిజయ, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, యూత్ నాయకులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.





# తెలంగాణ సాయుధ రహితంగా పోరాట స్ఫూర్తిని కొనసాగిద్దాం

### భవిష్యత్తు ఉద్యమాలకు సిద్ధం కావాలి సిపిఐ శ్రేణులకు సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య పిలుపు

**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 16:** నాడు జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం స్ఫూర్తిని కొనసాగిద్దాం భవిష్యత్తు ఉద్యమాలకు బాటలు వేద్దాం అని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య పిలుపునిచ్చారు. షాద్ నగర్ పట్టణంలోని పెన్షనర్ భవన్ లో జరిగిన తెలంగాణ వార్షికోత్సవ నియోజకవర్గ సభ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం శ్రీను అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొనా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్యమాట్లాడారు. నాడు తెలంగాణ సమాజం విముక్తి కావాలని లక్షల ఎకరాల భూములు పేదలకు దక్కాలని గ్రామాలను విముక్తి చేయాలని పోరాడిన విప్లవ యోధులు తెలంగాణ సాయుధ పోరాటాన్ని ముందుండి నడిపిన వీరులు ఎందరో



ప్రాణాలు అర్పించి నడిపిన సాయిధ పోరాటాన్ని నేడు బిజెపి నాయకులు వక్రీకరించి నిజాము రాజు ముస్లిం కాబట్టి పోరాడింది హిందువులని చరిత్రను వక్రీకరించే పద్ధతిలో మాట్లాడడం సరైనది కాదని సాయుధ పోరాటంతో మీకు ఏమిటి సంబంధం అని ఆయన బిజెపి నాయకులను ప్రశ్నించారు గ్రామ గ్రామాన తెలంగాణ సాయుధ పోరాటం యొక్క స్ఫూర్తిని కొనసాగించే పద్ధతిలో మన పోరాటాలు ఉండాలని షాద్నగర్ నియోజకవర్గ కమిటీ నిర్మాణం పైన అభివృద్ధి పైన దృష్టి పెట్టి పనిచేస్తే బలపడే అవకాశాలు ఉన్నాయని ఆయన అన్నారు ఈ నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని దానికి జిల్లా పార్టీ సహాయ సహకారాలు ఉంటాయని ఆయన తెలియజేశారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ నియోజకవర్గంలో వందలాది పరిశ్రమలు ఉన్నాయని లక్షలాదిమంది కార్మికుల పనిచేస్తున్న వారికి ఎలాంటి చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించడంలో యాజమాన్యాలు పూర్తిగా విఫలం అవుతున్నాయని భవిష్యత్తులో కార్మికోరుగా పోరాటాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు సిపిఐ పార్టీ నియోజకవర్గ కమిటీ తరఫున ప్రజా సమస్యల మీద భవిష్యత్తులో ఆందోళన పోరాటాలు నిర్వహిద్దామని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపును ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు బుద్ధుల జంగయ్య మండల కార్యదర్శులు ఎండీ షకీల్ గోవింద్ నాయక్ నర్సింహ గడ్డం జంగయ్య వెంకటేష్ లింగం నాయక్ చంద్రబాబు ఏఐ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎం పవన్ చౌహాన్ సీపీఐ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్టేట్ లెవెల్ ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్షిప్ 2025 పోటీలు

- స్టేట్ క్రికెట్ మాజీ క్రీడాకారుడు శ్రీధర్ వర్మ ముదిరాజ్ హాజరయ్యారు

**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 16:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ నిర్వాకులు స్టేట్ లెవెల్ ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్షిప్-2025 పోటీలు షాద్ నగర్ లోని రామ్ మందిర్ లో నిర్వాహకులు బాలరాజ్ మాస్టర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. హాజరైన తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి అధికార ప్రతినిధి శ్రీధర్ వర్మ ముదిరాజ్ ని విద్యార్థులు,మాస్టర్స్ ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న స్టేట్ క్రికెట్ మాజీ క్రీడాకారుడు శ్రీధర్ వర్మ నీ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు,కరాటే కుంపు క్రీడాకారులు ,మాస్టర్స్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# తెలంగాణ ఉద్యమకారుల బస్సు యాత్రకు రంగం సిద్ధం

- మహబూబాబాద్ జిల్లాలో నేతల స్వాగత ఏర్పాట్లు
- తెలంగాణ ఉద్యమకారుల మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ముద్దసాని వెంకటేశ్వర్లు

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), సెప్టెంబర్16:** తెలంగాణ ఉద్యమకారులు తమ డిమాండ్లను సాధించుకునేం దుకు మరోసారి ఉద్యమబాట పట్టారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీ నుంచి బస్సు యాత్ర ప్రారంభం కానుంది.ఈ యాత్ర జనగాం నుంచి మొదలై మహబూబాబాద్ జిల్లాలోని పలు మండలాల గుండా కొనసాగనుంది.**డిమాండ్లతో బస్సు యాత్ర:** గతంలో జరిగిన తెలంగాణ ఉద్యమం లో క్రియాశీలకంగా పాల్గొన్నవారికి ప్రభుత్వం నుంచి సరైన గుర్తింపు, సహాయం అందడం లేదని ఉద్యమకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో, బస్సు యాత్ర ద్వారా ప్రజలను, ఉద్యమకారులను ఏకతాటిపైకి తీసుకువచ్చి, ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని ఫోరం నిర్ణయించింది. **బస్సు యాత్రలో ప్రధానంగా:** ఉద్యమకారులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. పెన్షన్లు, హెల్త్ కార్డులు మంజూరు చేయాలి. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇవ్వాలి. ఉద్యమంలో పాల్గొన్నవారికి తగిన గుర్తింపు, సహాయం అందించాలి.ఈ అంశాలను ప్రధాన డిమాండ్లుగా ప్రచారం చేయనున్నారు.**జిల్లాలో స్వాగత ఏర్పాట్లు:** తెలంగాణ ఉద్యమకారుల మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ముద్దసాని వెంకటేశ్వర్లు ఈ యాత్రకు జిల్లాలో ఘనంగా స్వాగతం పలికేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.జిల్లాలోని అన్ని మండలాల నాయకులకు, మండల కమిటీ అధ్యక్షులకు, అనుబంధ సంఘాల సభ్యులకు ఆయన పిలుపునిచ్చారు. స్టేషన్ ఘన్‌పూర్, పాలకుర్తి, వర్ధన్నపేట, రాయపర్తి, తొర్రూర్, దంతాలపల్లి, నర్సింలపేట్, నెల్లికుదురు వంటి మండలాల్లోని ఉద్యమకారులను అప్రమత్తం చేస్తూ, బస్సు యాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ముద్దసాని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..."మన నాయకుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఈ యాత్రలో పయనిస్తూ మనందరికీ ఉద్యమ స్ఫూర్తిని నింపుతారు. అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన హామీలను తక్షణమే నెరవేర్చాలని మనం గట్టిగా డిమాండ్ చేయాలి అని అన్నారు.మన సత్తా ఏమిటో ప్రభుత్వానికి చాటిచెప్పేందుకు ఈ యాత్ర ఒక మంచి అవకాశం అని పేర్కొన్నారు.కాబట్టి జిల్లాలోని ఉద్యమకారులందరూ ఒక్కతాటిపైకి వచ్చి, ఈ బస్సు యాత్రను విజయవంతం చేయాలి" అని పిలుపునిచ్చారు. ఈ బస్సు యాత్ర ద్వారా తెలంగాణ ఉద్యమకారుల సమస్యలు మరోసారి ప్రభుత్వ దృష్టికి వెళ్లే అవకాశం ఉందని, దీని ద్వారా వారి డిమాండ్లు నెరవేరవచ్చని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.



# మహబూబాబాద్ జిల్లా కలెక్టర్‌ని కలిసిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) సెప్టెంబర్ 16:** తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలోని అభివృద్ధి పనులపై పలు ముఖ్య అంశాలను ప్రస్తావించారు.ఈ సందర్భంగా పాలకుర్తి ఎమ్మెల్యే మాట్లాడుతూ. తొర్రూర్ మున్సిపాలిటీలో ఇంకా పెండింగ్‌లో ఉన్న సిసి రోడ్లు మరియు సిసి డ్రెయిన్ పనులు పండుగల దృష్ట్యా అత్యవసరంగా పూర్తి చేయాలని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న ఇంద్రమ్మ ఇండ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని, వాటి నిర్మాణానికి అవసరమైన ఇసుక సరఫరా సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.అంతేకాకుండా, తొర్రూర్ పట్టణంలో అసంపూర్తిగా ఉన్న షాపింగ్ కాంప్లెక్స్‌ను పూర్తి చేసి త్వరగా ప్రజల వినియోగానికి అందుబాటులోకి తేవాలని కలెక్టర్ ని అభ్యర్థించారు.ప్రజలకు లబ్ధి చేకూరే పనులు పెండింగ్‌లో ఉండకూడదు. అభివృద్ధి పనులను నిరంతరాయంగా పూర్తి చేసి, ప్రజలకు సౌకర్యాలు కల్పించటం ప్రభుత్వ బాధ్యత" అని పేర్కొన్నారు.కలెక్టర్ ఎమ్మెల్యే అభ్యర్థనపై సానుకూలంగా స్పందించి, సంబంధిత శాఖలకు ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన వరంగల్ ఎంపీ



### వరంగల్ పార్లమెంట్ నియోజక వర్గ అభివృద్ధి పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించిన వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య

**తొలి అక్షరం/హన్మకొండ సెప్టెంబర్ 16:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య హైదరాబాద్ లో మంగళవారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా కాజీపేట రైల్వే స్టేషన్ ఎదుట నూతన మల్టీ మోడల్ ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం నిర్మాణానికి త్వరిత గతిన చర్యలు తీసుకోవాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. ఈ బస్టాండ్ నిర్మాణం ద్వారా ప్రయాణీకులకు విశేష ప్రయోజనం చేకూరు తుందని అభిప్రాయ పడ్డారు. భూపాలపల్లి లో రైల్వే స్టేషన్ ఏర్పాటు, భూపాలపల్లిని హసన్ పర్తి రోడ్ లేదా భూపాలపల్లి జిల్లాకు దగ్గరగా ఉన్న ఉప్పల్, కమలాపూర్ రైల్వే స్టేషన్‌లకు అనుసంధానించే కొత్త రైల్వే లైన్ నిర్మాణంతో ప్రజా ప్రయోజనంతో పాటు ప్రాంతీయ అభివృద్ధి జరుగుతుందన్నారు. ఇప్పటికే విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లాలని మరోసారి రాష్ట్ర ప్రభుత్వం తరపున కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకు రావాలని సీఎంని కోరారు. అలాగే నష్కల్ నుండి హసన్‌పర్తి మరియు చింతల్ పల్లి నుండి నష్కల్ వరకు రెండు కొత్త రైల్వే బైపాస్ లైన్లను ప్రతి పాదించారని, ప్రతిపాదిత అలైన్‌మెంట్‌లు వరంగల్ మాస్టర్ ప్లాన్ 2041కి విరుద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఈ ప్రతి పాదనలు రాష్ట్ర ప్రభుత్వం గానీ కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) గానీ స్థానిక ప్రతి నిధులను సంప్రదించ కుండానే తయారు చేయబడ్డాయని ఎంపీ పేర్కొన్నారు. ప్రస్తుత ప్రతి పాదనలను పునఃపరిశీలిం చడం ద్వారా ఓ ఆర్ ఆర్ ను ఆనుకుని రైల్వే మౌలిక సదుపాయాలను ప్లాన్ చేయాలని, అప్పుడు రైతుల సమస్య తీరుతుందని, ట్రాఫిక్ సమస్య ఉండదని, వరంగల్ నగర ప్రణాళికతో పాటు అభివృద్ధికి దోహద పడుతుందని పేర్కొన్నారు. ఈ అంశంపై కూడా గతంలో కేంద్ర రైల్వే మంత్రిని కలసి వినతి పత్రం సమర్పించిన ట్లు వెల్లడించారు. రైల్వే అలైన్మెంట్ మార్పు విషయం వెంటనే కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఎంపీ సీఎం కి విజ్ఞప్తి చేసారు. వరంగల్ పార్లమెంటరీ నియోజక వర్గం లోని ఎంతో గొప్ప చారిత్రాత్మక దేవాలయాలైన శ్రీ భద్రకాళి ఆలయం, వేయి స్తంభాల ఆలయం తో పాటు చిల్పూర్ శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి ఆలయం సమగ్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ ప్రసాద్ పథకం సహకరించాలని, కేంద్ర ప్రభుత్వంతో వీలైనంత త్వరగా ఆలయాల అభివృద్ధిపై చర్చించి, అవసరమైన నిధులను త్వరగా మంజూరు చేసే విధంగా చూడాలని కోరారు. వరంగల్ జిల్లా పరిధిలో ఉన్న చారిత్రాత్మకమైన దేవాలయాలను పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని, అలాగే జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కోటగుల్లు (ఘణపూర్ దేవాలయాన్ని), నాపాక, రెడ్డి గుడి దేవాలయాల పునరుద్ధరణ ను వేగవంతం చేయాలని సీఎంని కోరారు. ఈ మేరకు సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి త్వరలో నే రాష్ట్ర ప్రభుత్వం తరపున కేంద్రానికి వినతి పత్రం అందజేస్తామని తెలియజేసారు.

# యూత్ లీడర్‌గా వారణాసి శివవర్మ

- సంఘ సంక్షేమమే లక్ష్యం
- బేడ బుడగ జంగం కమ్యూనిటీలో కొత్త అధ్యాయం
- బీబీజేహెచ్పిఎస్వైపీ రాష్ట్ర అధ్యక్షుడిగా వారణాసి శివవర్మ ఏకగ్రీవ ఎన్నిక



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం)సెప్టెంబర్16:** జనగం జిల్లా స్టేషన్ ఘనపూర్ కి చెందిన వారణాసి శివవర్మ, ఇటీవల బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి యూత్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ నియామకం కమ్యూనిటీలో ఒక కొత్త ఆశాకిరణంగా నిలిచింది.బేడ బుడగ జంగం జేఏసి చైర్మన్ తూర్పటి హనుమంతు,బిజెఎచ్పిఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు గగనం మంతప్ప, బిజెఎచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గగనం శేఖర్ ల చేతుల మీదగా బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి యూత్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా వారణాసి శివవర్మ ను సుందర విజ్ఞాన కేంద్రం దొడ్డి కొమురయ్య హాల్లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారణాసి శివవర్మ మాట్లాడుతూ...తన కమ్యూనిటీ సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తానని, వారి హక్కులు,అభివృద్ధి కోసం నిరంతరం పోరాడుతానని హామీ ఇచ్చారు. ఈ నియామకం తనను మరింత శక్తివంతంగా సమాజ సేవ చేయడానికి ప్రోత్సహించిందని ఆయన పేర్కొన్నారు.**సమాజ సేవ: యువతను ముందుకు నడిపించే ప్రణాళికలు:**వారణాసి శివవర్మ తన సేవలను కేవలం పదవికే పరిమితం చేయకుండా, కమ్యూనిటీలో యువతను ముందుకు నడిపించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. **సామాజిక హక్కుల రక్షణ:** కమ్యూనిటీ సభ్యులు ఎదుర్కొంటున్న సామాజిక వివక్ష,సమస్యల పరిష్కారానికి కృషి చేయడం, ప్రభుత్వ పథకాల గురించి అవగాహన కల్పించడం.తన సంఘానికి చెందిన ప్రతి ఒక్కరి సమస్యలను పరిష్కరించేందుకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. యువతకు సరైన మార్గదర్శకత్వం లభిస్తే, ఏ సంఘమైనా అగ్రస్థానానికి చేరుకోవచ్చని ఆయన నమ్మకంగా చెప్పారు. ఈ సామాజిక సేవా ప్రయాణంలో, తన సంఘం ప్రజలందరి సహకారం తనకు ఎంతో అవసరమని ఆయన కోరారు.

# 'కిష్కింధపురి'పై మెగాస్టార్ ప్రశంసలు..



యంగ్ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్, అనుపమ పరమేశ్వరన్ జంటగా నటించిన చిత్రం 'కిష్కింధపురి'. ఇటీవల థియేటర్లలో విడుదలై పాజిటివ్ టాక్‌తో ప్రదర్శితమవుతున్న ఈ సినిమాకు మెగాస్టార్ చిరంజీవి నుంచి అద్భుతమైన ప్రశంసలు అందాయి. ఈ చిత్రంపై తన అభిప్రాయాలను పంచుకుంటూ ఆయన విడుదల చేసిన ఓ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ, "'కిష్కింధపురి' సినిమా నాకు నిజంగా బాగా నచ్చింది. ఇది కేవలం సాధారణ హారర్ థ్రిల్లర్ మాత్రమే కాదు. దర్శకుడు కౌశిక్ పగళ్ళపాటి ఎంచుకున్న సైకలాజికల్ యాంగిల్ చాలా కొత్తగా, ఆసక్తికరంగా అనిపించింది" అని కొనియాడారు. బెల్లంకొండ సాయి శ్రీనివాస్ నటన ఎంతో బాగుందని, అనుపమ పరమేశ్వరన్ కూడా తన పాత్రకు పూర్తి న్యాయం చేసిందని మెచ్చుకున్నారు. సినిమా సాంకేతిక అంశాల గురించి కూడా చిరంజీవి ప్రత్యేకంగా ప్రస్తావించారు. "చైతన్ భరద్వాజ్ అందించిన పాటలు, నేపథ్య సంగీతం సినిమాకు మంచి ఎనర్జీ ఇచ్చాయి. టెక్నికల్ వర్క్ సినిమా స్థాయిని మరింత పెంచింది. నా తదుపరి చిత్రం 'శివ శంకర వరప్రసాద్ గారు'కు నిర్మాతలుగా ఉన్న సాహు గారపాటి ఈ సినిమాకు మద్దతు ఇవ్వడం సంతోషంగా ఉంది" అని తెలిపారు. ఇలాంటి ఒక కొత్త ప్రయత్నాన్ని ప్రతి ఒక్కరూ ఆదరించాలని, థియేటర్లలో చూసి ఈ చిత్రాన్ని ప్రోత్సహించాలని ఆయన ప్రేక్షకులను కోరారు. ప్రస్తుతం మంచి స్పందనతో నడుస్తున్న 'కిష్కింధపురి' చిత్రానికి మెగాస్టార్ ప్రశంసలు తోడవడంతో రాబోయే రోజుల్లో బాక్సాఫీస్ వద్ద వసూళ్లు మరింత పెరిగే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# బ్లాక్ బస్టర్ తరువాత కనిపించని బ్యూటీ!



హీరోయిన్ అంటే గ్లామరస్ గానే ఉండాలి .. పాటలకి ముందే రావాలి .. పాటల్లో మాత్రమే కనిపించాలి అనే రోజులు పోయాయి. ఇప్పుడు చాలామంది హీరోయిన్స్ నటన ప్రధానమైన పాత్రలను మాత్రమే ఒప్పుకుంటూ వెళుతున్నారు. అలాంటి హీరోయిన్స్ లో సాయిపల్లవి .. నిత్యామీనన్ .. ఆ తరువాత స్థానంలో ఐశ్వర్య రాజేశ్ కనిపిస్తుంది. కోలీవుడ్ ప్రేక్షకుల హృదయాలను కొల్లగొడుతూ, తెలుగు తెరపై చోటు సంపాదించుకున్న కథానాయిక ఆమె.

ఐశ్వర్య రాజేశ్ గతంలో కొన్ని తెలుగు సినిమాలు చేసింది. అయితే తెలుగులో ఆమె నేరుగా చేసిన సినిమాలకంటే కూడా, తమిళం నుంచి ఓటీటీకి వచ్చిన అనువాదాలు ఇక్కడి ప్రేక్షకులకు మరింత చేరువ చేశాయి. ఆ జాబితాలో డ్రైవర్ జమున .. గ్రేట్ ఇండియన్ కిచెన్ .. సొపన సుందరి .. ఫర్హానా వంటి సినిమాలు కనిపిస్తాయి. ఈ సినిమాలలోని ఆమె నటనకు ప్రేక్షకులు ఫిదా అయ్యారు. ఆమె అభిమానులుగా మారిపోయారు. అలాంటి ఐశ్వర్య రాజేశ్ కి ఈ ఏడాది ఆరంభంలోనే 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో బ్లాక్ బస్టర్ పడింది. ఈ సినిమాలో ఆమె పాత్రకి కూడా మంచి పేరు వచ్చింది. ఈ సినిమా తరువాత ఐశ్వర్య రాజేశ్ ఇక్కడ వరుస సినిమాలు చేసుకుంటూ వెళ్లడం ఖాయమని అంతా అనుకున్నారు. కానీ అలాంటి వాతావరణమేమీ కనిపించడం లేదు. కన్నడ ఇండస్ట్రీలోకి అడుగుపెడుతుండటం .. తమిళంలో బిజీగా ఉండటమే అందుకు కారణమా? లేదంటే సరైన కథలు రాకపోవడమా? అనేదే ఆమె అభిమానులకు అర్థం కావడం లేదు.



# సైలెంట్ గా పని కానిచ్చేస్తున్న తారక్

ఎన్నో ఆశలు పెట్టుకుని బాలీవుడ్ ఎంట్రీ ఇస్తూ ఎన్టీఆర్ చేసిన వార్2 సినిమా బాక్సాఫీస్ వద్ద ఫ్లాప్ అవడంతో తారక్ కొంత కాలం పాటూ అన్నింటి నుంచి గ్యాప్ తీసుకున్నారు. ఇప్పుడు మళ్లీ అన్నింటినీ అధిగమించి, తన నెక్స్ట్ మూవీ షూటింగ్ లో జాయిన్ అయ్యారు తారక్. ఎన్టీఆర్ తన తర్వాతి సినిమా డ్రాగన్ ను కెజిఎఫ్, సలార్ ఫేమ్ ప్రశాంత్ నీల్ తో చేస్తున్న విషయం తెలిసిందే. జనవరి వరకు నో అప్డేట్స్ ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ హైదరాబాద్ లో జరుగుతుండగా, లాస్ట్ వీక్ ఈ సినిమా షూటింగ్ ను చిత్ర యూనిట్ ఎలాంటి అనౌన్స్‌మెంట్ లేకుండానే తిరిగి మొదలుపెట్టినట్టు సమాచారం. అంతేకాదు, డ్రాగన్ కు సంబంధించి ఎలాంటి అప్డేట్స్ ను చిత్ర యూనిట్ వచ్చే ఏడాది జనవరి వరకు రిలీజ్ చేయడానికి రెడీగా లేదని సన్నిహిత వర్గాల నుంచి తెలుస్తోంది. భారీ నష్టాల్ని మిగిల్చిన వార్2 అటు ప్రశాంత్ నీల్, ఇటు ఎన్టీఆర్ ఇద్దరూ కూడా డ్రాగన్ ను భారీ యాక్షన్ ఎంటర్టైనర్ గా తెరకెక్కించడంపైనే తమ దృష్టి పెట్టారని తెలుస్తోంది. ఈ సారి ఆడియన్స్ ను కచ్ఛితంగా మెప్పించేలా ఎన్టీఆర్ అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారట. వార్2 సినిమా ఎన్టీఆర్ కెరీర్ కు భారీ నష్టాన్ని కలిగించడంతో పాటూ డిస్ట్రిబ్యూటర్లకు బాగా నష్టాలను మిగిల్చింది. డ్రాగన్ లో రిషబ్ శెట్టి గెస్ట్ రోల్ అందుకే ఈ సినిమా విషయంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ముందు నుంచే తారక్ జాగ్రత్తపడుతున్నారని టాక్ వినిపిస్తోంది. ఇదిలా ఉంటే ఈ సినిమాలో మరికొన్ని సర్‌ప్రైజులు కూడా ఉంటాయని అంటున్నారు. డ్రాగన్ సినిమాలో కాంతార ఫేమ్ రిషబ్ శెట్టి గెస్టు రోల్ లో కనిపించనున్నారని సమాచారం. ఈ విషయంపై మేకర్స్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన లేనప్పటికీ ఎన్టీఆర్ తో తనకున్న బాండింగ్ వల్ల రిషబ్ ఈ క్యారెక్టర్ ను చేయడానికి ఒప్పుకున్నారని తెలుస్తోంది. రుక్మిణి వసంత్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాకు రవి బస్రూర్ సంగీతం అందిస్తుండగా మైత్రీ మూవీ మేకర్స్ ఈ సినిమాను నిర్మిస్తోంది.

# చూపు తిప్పనివ్వని అందాల స్టార్ కిడ్



బాలీవుడ్‌లో ప్రస్తుతం ఉన్న యంగ్ స్టార్స్‌లో ఎక్కువ శాతం స్టార్ కిడ్స్ అనడంలో సందేహం లేదు. ఇండస్ట్రీకి ప్రతి ఏడాది ఎంతో మంది స్టార్ కిడ్స్ పరిచయం అవుతూ ఉంటారు. అయితే స్టార్ బ్యాక్ గ్రౌండ్ ఉన్నంత మాత్రాన వారు ఇండస్ట్రీలో కొనసాగడం సాధ్యం కాదు. వారిలో ప్రతిభ, అందం, ఇంకా అణుకువ ఉంటేనే ఇండస్ట్రీలో ఉంటారు. ప్రతి ఏడాది ఎంట్రీ ఇచ్చిన స్టార్ కిడ్స్ లో దాదాపుగా సగం మంది ఇండస్ట్రీ బయటకు వెళ్లి పోతారు. అలా నెపో కిడ్ గా ఎంట్రీ ఇచ్చిన అనన్య పాండేను మొదట అంతా చాలా తక్కువ సమయంకే కనిపించకుండా పోతుందని అంతా భావించారు. కానీ తన ప్రతిభ చూపిస్తూ, అందాల ఆరబోత చేస్తూ, సోషల్ మీడియా ద్వారా, వెండి తెరపై తనదైన సత్తా చాటాడం ద్వారా బాలీవుడ్‌లో మెల్ల మెల్లగా స్టార్ హీరోయిన్స్ స్థాయికి చేరుకునేందుకు గాను తీవ్రంగా ప్రయత్నాలు చేస్తోంది. కేసరి 2 తో వచ్చిన అనన్య పాండే ఆకట్టుకునే అందం ఉన్నప్పటికీ ఈ అమ్మడికి లక్ కలిసి రాలేదు. ఇండస్ట్రీలో అడుగు పెట్టి వరుస సినిమాలు చేయాలి అనుకున్న సమయంలోనే కరోనా వల్ల ఈమె ప్లాన్స్ రివర్స్ అయ్యాయి. అంతే కాకుండా ఇష్టం లేకుండా చేసిన లైగర్ సినిమా బాక్సాఫీస్ వద్ద బొక్క బోర్లా పడింది. విజయ్ దేవరకొండ హీరోగా పూరి దర్శకత్వంలో వచ్చిన ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద నిరాశ మిగిల్చింది. దాంతో కాస్త జాగ్రత్త పడ్డ ఈ అమ్మడు బాలీవుడ్‌లోనే సినిమాలు చేయడం మొదలు పెట్టింది. ఈ ఏడాది ఇప్పటికే కేసరి 2 సినిమాతో వచ్చిన అనన్య పాండే వచ్చే ఏడాది మరో రెండు మూడు సినిమాలతో ప్రేక్షకులను పలకరించే అవకాశాలు ఉన్నాయి. ఈ అమ్మడికి హిట్ లేకున్నా వరుస ఆఫర్లు రావడంకు కారణం ఈమె అందం అనడంలో సందేహం లేదు. రెగ్యులర్‌గా ఇన్‌స్టాగ్రామ్‌లో ఈమె అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేయడం అందరికీ తెలిసిందే. ఇన్‌స్టాగ్రామ్‌లో 26.5 మిలియన్‌ల ఫాలోవర్స్ ఇన్‌స్టాగ్రామ్‌లో ఏకంగా 26.5 మిలియన్ ఫాలోవర్స్ ఉన్న ఈ అమ్మడు ఏ ఫోటో షేర్ చేసినా నిమిషాల్లో వైరల్ అవుతుంది. తాజాగా ఈమె షేర్ చేసిన ఈ ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఎలాంటి డ్రెస్ వేసినా అనన్య పాండే చూపు తిప్పనివ్వదు. అలాంటి అనన్య పాండే ఈసారి థైస్ ను చూపిస్తూ కవ్వించే విధంగా ఫోటోలకు ఫోజ్ ఇవ్వడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఆగి మరీ ఈ అమ్మడి ఫోటోలు చూసే వారు చాలా మంది ఉన్నారు. సింపుల్ హెయిర్ స్టైల్ తో, డీసెంట్ మేకోవర్‌తో అనన్య పాండే ఈ ఔట్ ఫిట్ లో భలే ఉంది అంటూ అభిమానులతో పాటు, సోషల్ మీడియాలో ఆమెను ఫాలో అయ్యే వారు, అంతే కాకుండా నెటిజన్స్ తెగ కామెంట్స్ చేస్తున్నారు. ఇంత అందంగా ఉన్న లేడీకి కమర్షియల్ బ్రేక్ తప్పనిసరిగా రావాలంటూ కోరుకుంటున్నాం అంటున్న వారు చాలా మంది ఉన్నారు.

# రవితేజ ఫ్యామిలీ నుంచి మరో హీరో..
# 'మారెమ్మ' గ్లింప్స్‌తో మాస్ ఎంట్రీ



టాలీవుడ్ ఇండస్ట్రీకి మరో స్టార్ వారసుడు పరిచయం కాబోతున్నాడు. మాస్ మహారాజా రవితేజ సోదరుడు, నటుడు రఘు తనయుడు మాధవ్ భూపతి రాజు 'మారెమ్మ' అనే చిత్రంతో హీరోగా అరంగేట్రం చేస్తున్నాడు. సోమవారం మాధవ్ పుట్టినరోజు సందర్భంగా, చిత్ర బృందం ఈ సినిమాకు సంబంధించిన ఓ ప్రత్యేక గ్లింప్స్ వీడియోను విడుదల చేసి ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచింది.

విడుదలైన ఈ గ్లింప్స్‌లో మాధవ్ పూర్తి మాస్ అవతారంలో కనిపించి ఆకట్టుకున్నాడు. గుబురు గడ్డం, రగ్గడ్ లుక్‌తో లుంగీ కట్టుకొని నడుస్తున్న తీరు, అతని బాడీ లాంగ్వేజ్ చూస్తుంటే.. తొలి సినిమాతోనే బలమైన ముద్ర వేసేందుకు సిద్ధమయ్యాడని స్పష్టమవుతోంది. ఈ వీడియోతో సినిమాపై అంచనాలు ఒక్కసారిగా పెరిగాయి. ముఖ్యంగా మాధవ్ స్క్రీన్ ప్రెజెన్స్, ఇంటెన్స్ ఎక్స్‌ప్రెషన్స్ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. మాచర్ల నాగరాజు దర్శకత్వం వహిస్తున్న 'మారెమ్మ' చిత్రాన్ని మయూర్ రెడ్డి బండారు నిర్మిస్తున్నారు. ఇది పూర్తిగా గ్రామీణ నేపథ్యంలో సాగే యాక్షన్ ఎమోషనల్ డ్రామా అని చిత్ర యూనిట్ తెలిపింది. వాస్తవిక ఘటనల స్ఫూర్తితో, సహజమైన వాతావరణంలో ఈ సినిమాను చిత్రీకరిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలోనే ప్రకటిస్తామని నిర్మాతలు వెల్లడించారు.

ఈ సినిమాలో మాధవ్ సరసన దీపా బాలు హీరోయిన్‌గా నటిస్తోంది. వికాస్ వశిష్ఠ, వినోద్ కుమార్, దయానంద్ రెడ్డి, రూపా లక్ష్మి వంటి నటులు ఇతర కీలక పాత్రలలో కనిపించనున్నారు. ఈ చిత్రానికి ప్రశాంత్ విహారి సంగీతం సమకూరుస్తున్నారు.